18 వ వసంతంలోకి ...
సూర్య
www.suryaa.com
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
23 మార్చి 2025 | ఆదివారం | పేజీలు : 8

# ఎన్నాళ్లకు తీరేది ఈ బాధ ...!

- అధ్వానంగా మారిన ప్రధాన రహదారి అల్మాస్గూడ నుండి గుర్రం గూడా వెళ్లే మెయిన్ రోడ్డుని బాగు చేయాలని కేఎల్ఆర్‌కి వినతి



బాలాపూర్ మేజర్ న్యూస్(మార్చి 22): బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అల్మాస్ గూడ శివాలయం నుండి గుర్రం గూడ కు వెళ్లే ప్రధాన రహదారి అద్వానంగా మారిన ఎన్నాళ్ళకి బాధ తీరుతోదోన్నీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కెఎల్ఆర్ కీ అల్మాస్గూడ స్థానికులు వినేత్పత్రాన్ని సమర్పించారు. బడంగ్పేట్ 26వ డివిజన్లో శ్రీ శ్రీ హోమ్స్ , న్యూ తిరుమల నగర్ ,హనుమాన్ నగర్ , ఎం ఆర్ ఆర్ కాలనీ ,శ్రీ సాయి హోమ్స్, అదేవిధంగా మిగతా 2లో

## హిందూ, ముస్లింల సోదర భావానికి

# ప్రతీక ఇఫ్తార్ విందులు

### ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి





జల్ పల్లి, మేజర్ న్యూస్ (మార్చ్ 22):హిందూ, ముస్లింల సోదర భావానికి ప్రతీకగా ఇఫ్తార్ విందులు నిలుస్తాయని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పి సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. జల్ పల్లి మున్సిపాలిటీ, పహాడీ షరీఫ్ ప్రీమియర్ ఫంక్షన్ హాల్లో శనివారం బిఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సామూహిక నమాజ్ అనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లిం సోదర, సోదరీమణులకు ఫలహారాలు తినిపించి ఉపవాస దీక్ష విరమింపచేశారు.

అనంతరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ. రంజాన్ మాసంలో ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందులు హిందూ, ముస్లింల సోదరభావం పెంపొందించేందుకు ఎంతగానో దోహదపడతాయ న్నారు. జల్ పల్లి ప్రాంతం మతసామరస్యానికి ప్రతీకగా నిలిచిందన్నారు. అనంతరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ముస్లింలతో కలిసి విందులో పాల్గొని,ముస్లిం సోదరులందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో కైసర్ బామ్, సూర్ రెడ్డి కృష్ణారెడ్డి, అవినాష్ రెడ్డి,పల్లపు శంకర్, యంజాల జనార్ధన్, యంజాల అర్జున్, సయ్యద్ హుస్సేన్, సయాద్ పటేల్, మన్నన్, నాసర్ అవల్గి, ఫైసల్ భామ్, మేరాజ్ ఖాన్ యాతం పవన్ కుమార్ యాదవ్, నాగేష్ ముదిరాజ్,బిఆర్ఎస్ నాయకులు, ముస్లిం మత పెద్దలు, ముస్లిం సోదర, సోదరీమణులు తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుల జయంతి ఉత్సవాలకు

# అందరి సహకారం అవసరం

### జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (మార్చి 22)ః మహనీయుల జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. శనివారం కలెక్టరేటలోని సమావేశం మందిరంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి ఉత్సవాల సందర్భంగా సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... మహనీయుల జయంతి ఉత్సవాలను విజవంతంగా నిర్వహించేందుకు అందరి సహకారం అవసరమన్నారు. షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే మహనీయుల జయంతి ఉత్సవాలకు అన్ని సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. మహనీయుల జీవిత చరిత్రలను తెలుకునేందుకు వీలుగా ప్రజా ప్రతినిధులు, ఉద్యోగులు, ప్రజలు, విద్యార్థులను మిగతా 3లో

## రోడ్లు ఇలా..

# ప్రయాణం ఎలా ?

- ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు



పెద్దేముల్- కోటపల్లి రోడ్లు అధ్వానంగా మారిన దృశ్యం

పెద్దేముల్ , మేజర్‌న్యూస్(మార్చి 22): తాండూరు- సంగారెడ్డి ప్రధాన రహదారి అధ్వానంగా మారింది. అడుగడుగున గుంతలు పడటంతో ప్రతి నిత్యం ప్రయాణికులు నానా ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి సమయంలో గమ్యం చేరడం గగనంగా మారిందని వాపోతున్నారు. శుక్రవారం రాత్రి కురిసిన అకాల వర్షంతో తాండూరు- సంగారెడ్డి ప్రధాన రహదారిపై పెద్దేము ల్- బుద్దారం మధ్య పడిన గుంతల్లో వర్షం నీరు చేరడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.బోంబాయి ప్రధాన రహదారికి లింక్ రహదారి.ప్రతి నిత్యం వేల సంఖ్యలో వహణాలు తిరుగుతాయి.వెంటనే ప్రభుత్వం స్పందించి తాండూరు-సంగారెడ్డి రోడ్డును బాగుచేయాలని పెద్దేముల్, కోటపల్లి, మారేపల్లి, ఇందోల్‌తో పాటు పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## పశువైద్యశాల ప్రభుత్వ డాక్టర్ లేక

# పశువుల గోస విలవిల

- పశువుల గురించి తెలియని డాక్టర్లు వైద్యం చేయడంతో వికటించి మరణిస్తున్న పశువులు
- పాడి రైతు చంద్రకాంత్ రెడ్డి





చౌడాపూర్, మేజర్ న్యూస్ (మార్చి 22)ః చౌడాపూర్ మండల కేంద్రంలో పేరుకే ప్రభుత్వ పశు వైద్యశాలను ప్రభుత్వాలు ఏర్పాటు చేయడం జరిగింది. ప్రభుత్వ డాక్టర్ పోస్టు లేకపోవడంతో ఎవరిని అధికారులు నియమించకపోవడంతో ఎప్పుడు చూసినా ప్రభుత్వ వైద్యశాలను తాళం తీసి తెరిచి కాలి కుర్చీలతో ఉంటూ దర్శనమిస్తుం ది. పై అధికారులు నియమించిన డాక్టర్ మాత్రం నాకు రెండు మూడు మండలాలు ఉన్నాయి ఏ మండలంలో విధులు నిర్వహించాలి అందులో మళ్ళీ స్పెషల్ ఆఫీసర్ గా కేటాయిసి నేను ఎక్కడ విధులు నిర్వహించాలి, ఎక్కడ వైద్యం చేయాలి అని రైతులపై నిత్యం విరుచుకుపడుతూ అందుబాటులో లేకపోవడంమే కాకుండా తన ఇష్టానుసారంగా విధులు నిర్వహిస్తున్నాడని పాడి రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పై అధికారులు స్పందించి చౌడాపూర్ మండల కేంద్ర పశు వైద్యశాలకు ప్రభుత్వ డాక్టర్ ను నియమించి పాడి రైతులకు, పశువులకు అందుబాటులో ఉండే విధంగా చూడాలని పై అధికారులను రైతులు వేడుకుంటున్నారు.లక్షల రూపాయలు పెట్టి పాడి గేదెలను, ఆవులను తెచ్చుకొని సాకుతూ జీవనోపాధి గడుపుతూ ఉంటే అవి అనారోగ్యం పాలైతే ప్రభుత్వ వైద్యశాల దగ్గరికి వెళ్తే అక్కడ ఎవరు లేకపోవడంతో డాక్టర్ కు ఫోన్ చేస్తే నేను ఈ మండలంలో ఉన్న ఆ మండలంలో ఉన్న అని కహానీలు చెబుతూ పిల్లలను పంపిస్తాను వేరే వాళ్ళను పంపిస్తాను అంటూ వాటికి సరైన సమయంలో వైద్యం అందకపోవడంతో పశువులు మరణిస్తే మా జీవనోపాధి ఎలా అని లక్షల రూపాయలు అప్పులు చేసి తెచ్చుకొని అవి మరణిస్తే వాటి అప్పు కట్టలేక మా జీవనోపాధి లేక వాటితో పాటు మేము కూడా మరణించడమే మా గతి అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# నార్సింగిలో అరకొరగా రేషన్ షాపులు ? 2 లో

## ఎన్నాళ్లకు తీరేది ఈ బాధ...!

**మొదటిపేజీ తరువాయి...** 24 డివిజన్లో వెంకటేశ్వర కాలనీ, ఏఆర్‌సిఆర్ కాలనీ ,విశాఖ నగర్ ,జయశంకర్ కాలనీ ,వై ఎస్ ఆర్ నగర్ వరకు ఉన్న మేన్ రోడ్ మెట్రో వాటర్ వర్క్స్ వారు పైప్ లైన్ కోసం రోడ్ తవ్వేసి దాదాపు రెండు సంవత్సరాలు దాటి పోయిన ఇంకా సంబంధిత కాంట్రాక్టర్ రోడ్ వేయకుండా వదిలేయటంతో రోడ్డంతా గుంతలమయంతో వాహన దారులు ,అటు ఇటుగా వెళ్లే వివిధ కాలనీల వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారనీ మల్లారెడ్డి రాంరెడ్డి నగర కాలనీ అధ్యక్షుడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నవారు మల్లారెడ్డి తో పలువురు నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు.ప్రధానంగా ఈ రోడ్ అల్మాస్ గూడ ,గుర్రం గూడ గ్రామాలకి లింక్ రోడ్ ఈ రోడ్ మీదుగా రోజూ కొన్ని వేల వాహన దారుల రాకపోకలు కొనసాగుతాయనీ అన్నారు. అస్తవ్యస్తంగా మారిన రోడ్ నీ బాగు చేయించాలని గతంలో కార్పొరేషన్ కమిషనర్ దృష్టికి తీసుకొచ్చిన ఎలాంటి ప్రయోజనం లేకపోవడంతో ఎన్నాళ్ళకి ఈ బాధ తీరడం లేదని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇట్టి విషయ ంపై శనివారం మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్నగారి లక్ష్మా రెడ్డి నీ తుక్కుగూడ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అల్మాస్ గూడ కాంగ్రెస్ నేతలు కలవటంతో ప్రధాన రహదారినీ బాగు చేయాలని వినేత్పత్రా న్ని అందజేశారు. సానుకూలంగా స్పందించి వెంటనే సంబంధిత స్పెషలాఫీసర్ మున్సిపల్ కమిషనర్ తో మాట్లాడి రోడ్డు బాగు చేయిస్తానని కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి కాలనీవాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నవారు మల్లారెడ్డి ,బోయపల్లి గోవర్ధన్ రెడ్డి ,శ్రీ హిల్స్ అధ్యక్షుడు ఎన్. వెంకటేష్ గౌడ్ , శ్రీశ్రీ హోమ్స్ ప్రధాన కార్యదర్శి పి. లక్ష్మినరసింహ్మారెడ్డి ,కాంగ్రెస్ పార్టీ నాయ కులు డి. శ్రీను గౌడ్ ,శ్రీకాంత్ రెడ్డి, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## మల్లన్న దయతో ప్రజలు సంతోషంగా ఉండాలి



మణికొండ మేజర్ న్యూస్ (మార్చి 22)ః మల్లన్న దయతో ప్రజలు సంతోషంగా ఉండాలని రామక్రిష్ణారెడ్డి అన్నారు. మణికొండ మున్సిపల్‌లోని బీరప్ప మల్లన్న స్వామి ఆలయంలో హోమం, సత్యనారాయణ వ్రతం నిర్వహించగా ముఖ్య నాయకులు మణికొండ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ కె. రామక్రిష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ జైహింద్‌రావు, నార్సింగ్ మార్కెట్ కమిటి మాజీ వైస్ చైర్మన్ బుద్దోలు శ్రీరాములు, మణికొండ కురుమ సంఘం అధ్యక్షులు బుద్దోలు ముత్యాలు, మరియు నాయకులు కురుమ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## షాద్‌నగర్ ఆసుపత్రిని సంద ర్శించిన కాయకల్ప బృందం

ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (మార్చి 22): షాద్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రిని రాష్ట్ర ఆరోగ్య అధ్యయన (కాయకల్ప) మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రి బృందం శనివారం నాడు సందర్శించింది. ఈ సందర్భంగా షాద్‌నగర్ ఆసుప త్రికి చెందిన వైద్యులు డాక్టర్ శ్రీనివాస్ రె డ్డి, డాక్టర్ మాధవి, డాక్టటర్ దేవి తదితరులు ఆసుపత్రిలో కొనసాగుతున్న ఎనమిది విభాగాలకు సంబందించిన అంశాలను వివరించారు. ఆసుపత్రిలో కల్పిస్తున్న మౌళిక సదుపాయాలు, శానిటేషన్, వైద్యసేవలు, బోజనం, మందుల పంపిణీ, సిబ్బంది తీరు పట్ల ఆరా తీసిన బృందం సభ్యులు వై ప్రజారెడ్డి సంతృప్తి వ్యక్తం చేశారు.

## ఆకస్మిక వర్షంతో ప్రజలు ఇక్కట్లు



శంకర్‌పల్లి, మేజర్ న్యూస్ (మార్చి 22)ః ఆకస్మాత్తుగా రాత్రి కురిసిన భారీ వర్షానికి శంకర్‌పల్లి మున్సిపల్‌లోని ఫత్తేపురం ఫ్లై ఓవర్ బ్రిడ్జి కింద వరద నీరు చేరడంతో శనివారం ఉదయం వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర య్యాయి. దీంతో ట్రాఫిక్ పోలీసులు పక్కనుండి దారి మళ్లించి శంకర్‌పల్లి మున్సిపల్ కమిషనర్ యోగేశ్, సిఐ. శ్రీనివాస్‌గౌడ్, ఆర్ అండ్ బి ఏఈ చంద్రశే కర్‌రెడ్డి బ్రిడ్జి వద్దకు చేరుకొని పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి సమస్య మళ్లి రాకుండా చూడటానికి తప్పక ఆలోచన చేసి సమస్య శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు.



# నార్సింగిలో అరకొరగా రేషన్ షాపులు ?

- జనాభాకు సరిపడా రేషన్ షాపులు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు
- ఒకరికే మూడు షాపులు ఉన్నాయి అంటూ ప్రజల నుంచి ఆరోపణలు
- సమస్యను పరిష్కరించి షాపులను పెంచాలని కోరుతున్న వినియోగదారులు



గండిపేట్, మేజర్‌న్యూస్ (మార్చి 22): నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని నార్సింగిలో జాతీయ ఉత్పత్తి పంపిణీ చౌక ధరల దుకాణాలు సరిపోను లేక స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. దీంతో సామాన్య ప్రజలు నిత్యవసర సరుకులు అందక ఇబ్బందులు పడుతున్నారు. గండిపేట్ మండల పరిధిలో నార్సింగి గ్రామంలో జనాభా అత్యధికంగా ఉంటారు. ఈ ప్రాంతంలో పేద ప్రజలకు రేషన్ షాపుల ద్వారా వేలాది మందికి సరఫరా కావాల్సిన రేషన్ బియ్యం, ప్రభుత్వం అందించే సరుకులు అందడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో జనాభా తక్కువ ఉన్న సమయంలోనే నాలుగు రేషన్ షాపులు ఉండేవని, ప్రస్తుతం జనాభా రెండు రెట్లు పెరిగారని అన్నారు. దానికి అనుగుణంగా రేషన్ షాపుల సంఖ్య పెరగాల్సి ఉంది. పెరగకపోగా నాలుగు షాపులకు కేవలం రెండు షాపులే అయ్యాయని అన్నారు. జాతీయ ఉత్పత్తిదారుల




అధికారులు రేషన్ షాపు డీలర్లతో కుమ్మక్కై వారు ఇచ్చే కాసులకు కక్కుర్తి పడి నార్సింగిలో రేషన్ షాపుల సంఖ్య పెంచడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**ఒకే వ్యక్తికి మూడు రేషన్ షాపులా..?**

స్థానికంగా ఒక్క రేషన్ షాపులో 600 నుంచి 700 వరకు రేషన్ కార్డులు ఉంటాయని, దానికి అనుగుణంగానే అధికారులు నిత్యవసర సరుకులు ఆ షాపులకు సరఫరా చేస్తారని స్థానికులు తెలిపారు. కానీ నార్సింగి గ్రామంలో డీలర్ నెంబర్ 1, రిజిస్ట్రేషన్ నెంబర్ ఈ/2091/2004 షాపులో 2, 4 సంబంధించిన సరుకులు ఇక్కడే ఇస్తున్నారని, ఒకే షాపులో 2 వేల మంది వరకు నిత్యవసర సరుకులు తీసుకోవడం ఎలా సాధ్యమని ప్రశ్నిస్తున్నారు. ఒకే దగ్గర సరుకులు తీసుకోవాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒకే వ్యక్తికి మూడు జాతీయ ఉత్పత్తి పంపిణీ పథకం, చౌక ధరల దుకాణాలు ఎలా కేటాయిస్తారని, అధికారుల నిర్లక్ష్యంపై ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఒకే వ్యక్తికి మూడు రేషన్ షాపులను కేటాయించడం వల్ల ప్రభుత్వం సరఫరా చేసే సరుకులు ప్రజలకు అందకుండా పక్కదారి పడుతున్నాయని తెలుపుతున్నారు. ఒక పక్క కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేద ప్రజలకు సకాలంలో నిత్యవసర సరుకులను సరఫరా చేయాలని చర్యలు చేపడుతుంటే నార్సింగిలో మాత్రం దానికి భిన్నంగా అధికారులు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు నార్సింగిలో జాతీయ ఉత్పత్తి పంపిణీ పథకం చౌక ధరల దుకాణాల సంఖ్యను పెంచి ప్రజల సమస్యను పరిష్కరించాలని వారు కోరుతున్నారు.

## ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి




శంకర్ పల్లి మేజర్ న్యూస్(మార్చ్ 22)...... గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన వైద్యం అందించాలనే సంకల్పంతో ఈ ఉచిత హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరిగిందని క్యాంపు నిర్వహకులు సామ్యూల్ జోసెఫ్, హర్షిత పోచంపల్లి అన్నారు. శనివారం రోజున శంకర్పల్లి మండలంలోని షెరిగూడ గ్రామంలో ఇండస్ ఇంటర్నేషనల్ స్కూల్ హైదరాబాద్ మరియు మెడికవర్ హాస్పిటల్, రెనోవా హాస్పిటల్ వైద్యులచే ఉచిత హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేశారు. ఉచిత వైద్య శిబిర నిర్వాహకులు సామ్యూల్ జోసెఫ్,అశ్రీత పోచంపల్లి ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలనే సంకల్పంతో ఈ వైద్య శిబిరం ఏర్పాటు చేయ డం జరిగిందని అన్నారు . ఈ శిబిరంలో నిపుణులైన అన్ని రకాల వైద్యులచే పరీక్షించి వారికి ఉచితంగా మందులు కూడా ఇవ్వడం జరిగిందని అన్నారు. అలాగే కార్డియాలజీ డాక్టర్ సూచన మేరకు ఈసీజీ కూడా ఇక్కడే తీయడం జరిగిందని అన్నారు. మొత్తం తొమ్మిది మంది డాక్టర్లు ఈ వైద్య శిబిరంలో పాల్గొన్నారు. సేరిగూడ గ్రామానికి చెందిన 300 మంది రోగులను పరీక్షించి అవసరమైన వారికి మెడిసిన్ కూడా ఇవ్వడం జరిగిందని అన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శెరిగూడ గ్రామ మాజీ సర్పంచ్ సత్యనారాయణ,మేఘ కన్స్ట్రక్షన్ అధినేత అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ మండల నాయకుల ముందస్తు అరెస్టులు

జిల్లేడు- చౌదరి గూడెం, మేజర్ న్యూస్:( మార్చి.22): మండలానికి బిఆర్ఎస్ వి కి చెందిన నాయకులను స్థానిక పోలీసులు అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్ కు తీసుకు వెళ్ళారు. తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ లో విద్యకు సంబంధించి 30 శాతము నిధులు కేటాయించాలని వెళుతున్న వారిని ముందస్తు అరెస్టులు చేశారు. బి ఆర్ ఎస్ వి మండలాద్యక్షుడు ధీమా గణేశ్ మాట్లాడుతూ అధిష్ఠానం ఆదేశాల మేరకు అసెంబ్లీ ముట్టడికి వెళుతుంటే దారిలో పోలీసులు అరెస్టులు చే శా రని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వము విద్యా పైన కాని విద్యార్థుల భవష్యత్తు పైన ఏ మాత్రం చితశుది లేదని ధీమా గణేశ్ అన్నారు. ఇప్పటికైనా సి ఎం స్పందించి విద్యార్థులకు 30. శాతం నిధులను విడుదల చేయాలని ఆయనడిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ వి నాయకులు సత్యం ముదిరాజ్, నవీన్ పటేల్. పిర్జపుర్ రమేశ్, ఎదిరా శేకర్, మాల మల్లేష్, ఎన్. యాదయా లు తదితరులు ఉన్నారు.

## షాద్ నగర్ నియోజక వర్గ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలుగా మాజీ ఎంపిటిసి పిట్ట రజిత

జిల్లేడు- చౌదరి గూడెం. మేజర్ న్యూస్,(. మార్చి.22):
మండల పరిధిలోని తుమ్మల పల్లి గ్రామానికి చెందిన మాజీ ఎం పి టి సి రజిత ను షాద్ నగర్ నియోజక వర్గ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గా ఉత్తరువ్వ అందజేసిన రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు జ్యోతి. శనివారము నాడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు పిట్ట రజిత వెంకటయ్య లకు జిల్లా అధ్యకషురాలు జ్యోతి చేతుల మీదుగా ఎంపిక ఉతరువ్వ అందజేశారు. రాష్ట్ర అధ్యకషురాలు మొగిలి సునీత రావు ఆదేశాల మేరకు షాద్ నగర్ నియోజక మహిళా అధ్యక్షురాలు పిట్ట రజిత వెంకటయ్య కు బాధ్యతలు అందజేసినట్లు ఆమె తెలిపారు. అనంతరము పిట్ట రజిత మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాకు నియోజక వర్గ అధ్యక్షురాలిగా బాధ్యతలు అందజేసి. నందుకు కాంగ్రెస్ పార్టీకి నావంతు కృషి చేస్తానని ఆమె హామీ ఇచ్చారు. నియోజక వర్గం లో మహిళా విభాగాన్ని పూర్తి స్థాయిలో పటిష్ట పరుస్తామని రజిత వెంకటయ్య తెలిపారు. నాకు ఈ అవకాశము కల్పించిన స్థానిక ఎమ్మెల్యే శంకరన్న కు. రాష్ట్ర అధ్యకషురాలు సునీత రావు. జిల్లా అధ్యకషురాలు జ్యోతి. చౌదరి గూడ మండల అధ్యక్షుడు చలి వెంద్రం పల్లి రాజు. నియోజక వర్గ మహిళా కాంగ్రెస్ కార్యకర్తల కు తదితరులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

## ఎమ్మెల్యే శంకరన్న చౌదరి గూడెంలో పర్యటన విజయవంతం చేయండి.

జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్.( మార్చి. 22):
షాద్ నగర్ ఎమ్మెల్యే శంకరన్న చౌదరి గూడెం ఆదివారము నాడు పర్యటనను విజయవంతం చేయాలని మండల అధ్యక్షుడు చలివెంద్ర ము పల్లి రాజు పిలుపు. అధ్యక్షుడు చలి వెంద్రము పల్లి రాజు ఆధ్వర్యములో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి. మరియు మన స్థానిక ప్రభుత్వ రంగ సంస్థల. చైర్మన్ ఎమ్మెల్యే వీర్లపలి శంకరన్న గార్లకు పాలాభిషేకం కార్యక్రమము జరుగుతుందని రాజు పిలుపు నిచ్చారు. రేపు ఉదయం 9 గంటలకు చౌదరి గూడెం మండల కేంద్రము లో పల బిషేకం జరగుతుంది ఆయన తెలిపారు. అనంతరము లాల్ పహడు లోని ఎస్ ఎస్ పంకషన్ హాల్ లో బి సి లకు 42 శాతం రిజర్వేషన్. ఎస్ ఈ. వర్గీకరణ, లక్ష్మీదేవి పల్లి ప్రాజెక్టు కు నిధులు కేటాయించ డము గురించి ఎమ్మెల్యే శంకరన్న ప్రసంగము ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్ర మానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకు లు. సింగిల్ విండో డైరెక్టర్ లు. సింగిల్ విండో చైర్మెన్ లు బిసి సెల్, ఎస్సి సెల్, ఎస్టీ సెల్. మైనారిటీ సెల్ అధ్యక్షు లు, మహిళ. విభాగం యూత్ కాంగ్రెస్ సభ్యులు అందరూ హాజరై సభ విజయవంతం చేయాలని మండల అధ్యక్షుడు రాజు పిలుపు నిచ్చారు.

# బెట్టింగ్ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవాలి

● **జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (మార్చి 22): బెట్టింగ్ కార్యకలాపాలకు పాల్పడితే కఠినమైన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి పేర్కొన్నారు. శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ అధికారులతో సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జిల్లాలో బెట్టింగ్, జూదం, ఇతర అక్రమ కార్యకలాపాలకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న కేసులను ప్రాధాన్యతతో తీసుకుని త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా మహిళలపై జరిగే నేరాలు, పిల్లలపై అఘాయిత్యాలు, మరియు సైబర్ నేరాలకు సంబంధించి వేగంగా దర్యాప్తు జరిపి న్యాయం కల్పించాలన్నారు.రోడ్డు ప్రమాదాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ప్రమాదాలకు కారణాలు విశ్లేషించి నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రమాదాలు అధికంగా జరుగుతున్న ప్రాంతాల్లో కళాజాత బృందాల ద్వారా ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. ఎర్రమట్టి ఇసుక, గుట్కా, మరియు ఖఆఖీ బియ్యం అక్రమ రవాణా జరుగుతున్నట్లు సమాచారం అందిన సందర్భంలో వెంటనే దాడులు నిర్వహించి, కేసులు చేయాలని అధికారులకు ఆదేశించారు. ప్రజల్లో సీసీటీవీ కెమెరాలపై అవగాహన కల్పించడానికి, ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని


సమావేశంలో పాల్గొన్న పోలీస్ అధికారులు

సూచించారు. సిసిటివిలు నేరాల నిరోధకతకు ఎంతగానో ఉపయోగపడుతాయి అని ఇట్టి విషయాన్ని ప్రజలకు అవగాహన కల్పించాలని, జిల్లాలో నిరంతరం డ్రంక్ అండ్ డ్రైవ్ చెకింగ్, ఓపెన్ బుజింగ్, మరియు వాహనాల తనిఖీలు నిర్వహించాల్సిందిగా అధికారులను ఆదేశించారు. నిర్లక్ష్యంగా వాహనాలు నడిపేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ పిట్టి కేసుల పైన ప్రత్యేక దృష్టి పెట్టాలని, నిత్యం నిఘా పెట్టి నేరాలను తగ్గించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.కేసులలో నిందితులకు త్వరగా శిక్షలు విధింపచేయించేందుకు కోర్ట్ మానిటరింగ్ వ్యవస్థపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు.అనంతరం జిల్లా ఎస్పీ గారు పోలీస్ స్టేషన్‌లో పని చేస్తున్న ప్రతి ఒక్క ఫంక్షనల్ వర్టికల్ గురించి వివరంగా అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వికారాబాద్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి, పరిగి డిఎస్పి శ్రీనివాస్, తాండూర్ డిఎస్పి బాల కృష్ణ రెడ్డి, డిసిఆర్‌బి డిఎస్పి జానయ్య, జిల్లా ఇన్స్పెక్టర్‌లు, సర్కిల్ ఇన్స్పెక్టర్‌లు, ఎస్ఐలు, ఆర్ఐలు, ఆర్ఎస్ఐ లు తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుల జయంతి ఉత్సవాలకు
## అందరి సహకారం అవసరం


సమావేశంలో పాల్గొన్న వివిధ సంఘాల నాయకులు

భాగస్వాములను చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రతి గ్రామంలో మహనీయుల జయంతి ఉత్సవాలను నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. భవిష్యత్తు తరాలకు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, మహాత్మ జ్యోతిభా పూలే జీవిత చరిత్రలు తెలుసుకునే విధంగా చిత్ర, నాటక ప్రదర్శన ద్వారా తెలిపే విధంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్, ఎస్సీడీడబ్ల్యుఓ మల్లేశం, డిఎండబ్ల్యుఓ కమలాకర్ రెడ్డి, డిఐఓ శంకర్ నాయక్, దళిత సంఘాల నాయకులు రాజలింగం, కృష్ణయ్య, నర్సింలు, రామచంద్రయ్య, అశోక్ కుమార్, జగదీశ్వర్, మల్లేశం, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# కోట్ పల్లీ ప్రాజెక్టు ను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెయాలి

● **ఉమ్మడి జిల్లాలోనే ఎంతో ప్రసిద్ధి గాంచిన ప్రాజెక్టు**
● **అధిక నిధులు కేటాహించాలి**
● **అసెంబ్లీలో గొంతు విప్పిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి**

తాండూరు మేజర్ న్యూస్ (మార్చి 22): ఉమ్మడి రంగా రెడ్డి జిల్లాలోనే ఎంతో ప్రసిద్ధి గాంచి ఉన్న తాండూరు నియోజకవర్గం లోని కోట్ పల్లీ ప్రాజెక్టు ను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెందే విదంగా చూడాలి అని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం నాడు అసెంబ్లీ లో స్పీకర్ ద్వారా సంబంధిత మంత్రిని కోరారు. కోట్ పల్లీ ప్రాజెక్టు ను అభివృద్ధి చేయాలి అని తాండూరు నియోజకవర్గం ప్రజల తరపున విన్నవిస్తున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఉమ్మడి జిల్లాకే ఈ ప్రాజెక్ట్ మణి హరంగా ఉన్నదని ఈ ప్రాజెక్టు ప్రాంతానికి హైదరాబాద్ తో పాటు వివిధ ప్రాంతాల నుంచి ప్రతి శని, ఆదివారల్లో



ఐదు నుండి పది వేల మంది వరకు విహార యాత్రకు వస్తుంటారని అన్నారు. ప్రాజెక్టు లో బొట్టింగ్ ఏర్పాటు చేసి టు రిజం శాఖ ద్వారా అభివృద్ధి చేయాలి అని మంత్రి ని కోరారు. అందరికీ సౌకర్యం కల్గుతుంది అని అన్నారు హైదరాబాద్ కు అతి దగ్గరలో వికారాబాద్ సమీపంలో అనంతగిరి కొండలు ఉన్నాయని వాటిని చూడడానికి వచ్చిన వారు కోట్ పల్లి ప్రాజెక్టు కు వస్తుంటారని అన్నారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం హయాంలో అభివృద్ధి చెందాలేదు అని, పరిగి ప్రాంతానికి చెందిన ముగ్గురు ప్రాజెక్టు లో పడి గతంలో మృతి చెందారు అని ఎమ్మెల్యే గుర్తు చేశారు. ఈ విషయం లో స్పీకర్ ప్రత్యేక దృష్టి పెట్టాలి అని కోరారు.

## నేడు తాండూరులో వివిధ ప్రోగ్రామ్స్‌లలో పాల్గొననున్న ఎమ్మెల్యే

● **ఇందిరమ్మ కమిటీ, ఇఫ్తార్ విందులో, పాల్గొన నున్న బుయ్యని**



తాండూరు మేజర్ న్యూస్ (మార్చి 22): తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి నేడు ఆదివారం నాడు తాండూరులో ఏర్పాటు చేసిన వివిధ కార్యక్రమలల్లో పాల్గొనను న్నారు. టౌన్‌లోని ఎస్‌విఆర్ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన నియోజకవర్గం స్థాయి ఇందిరమ్మ కమిటీ సభ్యుల సమావేశంలో ఉదయం పది గంటలకు పాల్గొంటారు సాయంత్రం ఆరు గంటలకు క్లాసిక్ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమం లో పాల్గొంటారు. ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఈ ఇఫ్తార్ విందు ను ఏర్పాటు చేశారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన శ్రేణులు, తదితరులతో కలిసి ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పాల్గొంటారు అని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ప్రతినిధులు శనివారం నాడు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# నిరుద్యోగ యువతకు ఆసక్తి ఉన్న రంగాల్లో శిక్షణ ఇచ్చి ఉపాది కల్పించాలి

● **జిల్లా అదనపు కలెక్టర్ సుదీర్**

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (మార్చి 22): జిల్లాలో నిరుద్యోగ యువతకు ఆసక్తి ఉన్న రంగాల్లో శిక్షణ నిచ్చి ఆర్థికంగా ఎదిగేందుకు ఉపాది కల్పించేలా అధికారులు కార్యాచరణ అమలు చేయాలనీ జిల్లా అదనపు కలెక్టర్ సుదీర్ అన్నారు. శనివారము తన చాంబర్‌లో జిల్లా స్తాయి స్కిల్ కమిటి సమావేశము నిర్వహించారు. ఈ సందర్బంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో కలెక్టర్ చైర్మెన్ గ 16 మంది సబ్యులతో జిల్లా స్థాయి కమిటి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నిరుద్యోగ యువతకు ఉపాది లభించేందుకు అవసరమైన నైపుణ్యత, శిక్షణ అందించేందుకు జిల్లా స్థాయి కమిటి పని చేస్తుందని, జిల్లాలో జనాభా తయారి, సర్వీసు, సెక్టార్‌లలో ఉపాధి పోడుతున్నారని తెలిపారు. చిన్న పరిశ్రమల స్తాపన, స్టార్ట్ అప్ కల్చర్, స్టాండప్ ఇండియా, స్టార్ట్ అప్ ఇండియా వంటి వాటిపై అవగాహనా కార్యక్రమాలను జిల్లా స్థాయి స్కిల్ కమిటి ద్వార చేపట్టాలని తెలిపారు. ఉపాధి అవకాశాలు కల్పించేలా యువతను తాయారు చేయాలనీ అన్నారు. కేంద్ర ప్రభుత్వ రంగం, ఆర్మీ, బ్యాంకు రిక్రుట్మెంట్‌కు సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు



యువతకు తెలియ జేస్తూ వారు ఉపాధి అవకాశాలు పొందేలా అవసరమైన శిక్షణ అందించేందుకు కార్యాచరణ అమలు చేయాలనీ తెలిపారు. పెద్ద కంపనిల యొక్క ప్రస్తుత డిమాండ్ ప్రకారం యువతకు నైపున్యత ఉండేలా చూడాలని తెలిపారు. ప్రదాన మంత్రి సూర్య రష్మి యోజన పథకం స్వ శక్తి మహిళా సంఘాలు, మేప్మా సంఘాలు ఏర్పాటు చేసుకునేల చర్యలు చేపట్టాలని వీరికి అవసరమైన శిక్షణ నిర్వహించాలని అన్నారు. సమావేశంలో జిల్లా ఉపాది కల్పనా అధికారి షేక్ అబ్దుల్ సుభాన్, ఎస్సి అభివ్రుది అధికారి మల్లేశం, వ్యవసాయ అధికారి మోహన్ రెడ్డి, ఎస్టి వెల్ఫేర్ అధికారి కమాలాకర్ రెడ్డి , స్పోర్ట్స్ అధికారి హనుమంత రావు , సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు.

## మాజీ కౌన్సిలర్ బదనాపురం శ్రీనివాస్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే మల్లారెడ్డి

● **రాజకీయ ప్రముఖుల శ్రద్ధాంజలి**



కీసర,మేజర్ న్యూస్, (మార్చి 22):నాగారం మున్సిపల్ మాజీ కౌన్సిలర్ బదనాపురం శ్రీనివాస్ అకాలమరణం పట్ల మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన శనివారం శ్రీనివాస్ నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి దుఃఖంలో తాము భాగస్వాములమని, కుటుంబానికి అన్ని విధాలుగా అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నాగారం మాజీ మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు తేల్ల శ్రీధర్, మాజీ కౌన్సిలర్ ఆంజనేయులు గౌడ్, నాయకులు కౌకుట్ల అనంతరెడ్డి, బండారి శ్రీకాంత్ యాదవ్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.బదనాపురం శ్రీనివాస్ ప్రజల మద్దతుతో కొనసాగిన ప్రజా జీవితం, ప్రజల పట్ల ఆయన చూపిన చిత్తశుద్ధి ఎంతో మందికి ఆదర్శంగా నిలుస్తుందని నాయకులు ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఆయన మరణం బిఆర్ఎస్ పార్టీకి, మండల రాజకీయాలకు తీరని లోటని పేర్కొన్నారు.

## చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం

● **యాలాల ఎంపీవో గాలి యాదయ్య**




యాలాల మేజర్ న్యూస్:(మార్చ్ 22) మండలం పరిధిలోని అగ్గనూర్ గ్రామంలో వేసవిలో దాహం తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందయమని యాలాల ఎంపీవో గాలి యాదయ్య అన్నారు. చలివేంద్రాన్ని ఏర్పాటు చేయగా ఎంపీవో యాదయ్య పంచాయతీ కార్యదర్శి రమాదేవి పలువురు ప్రజాప్రతినిధుల తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ముందుకు వచ్చిన సభ్యులను అభినందిస్తున్నట్లు చెప్పారు. చలివేంద్రం ఏర్పాటు చేయడం గొప్ప విషయమని వారు అన్నారు.

## యాదవ సంఘం ఆధ్వర్యంలో గ్రామ కమిటీ ఎన్నిక



దోమ, మేజర్ న్యూస్ (మార్చి 22): అఖిల భారత యాదవ సంఘం ఆధ్వర్యంలో గ్రామ కమిటీలు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా దోమ మండలం అధ్యక్షులుగా నరసింహ యాదవ్, అధ్యక్షతన బడెంపల్లిలో యాదవ గ్రామం కమిటీ ఎన్నుకున్నారు. ఈ కమిటీలో అధ్యక్షులు అంజి యాదవ్ ఉపాధ్యాక్షులు రాజు యాదవ్, ప్రధాన కార్యదర్శి ఆనంద్ యాదవ్, కార్యదర్శి మల్కయ్య యాదవ్ కొశాదికారి, శ్రీనివాస్ యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కుల పెద్దలు పాల్గొన్నారు.

**LOSS OF DOCUMENTS**

I, Sri Murikipudi Ashok Babu, S/o Murikipudi Peraiah, Aged about 40 yrs, Occ: Business, R/o H.No. 12-21, Dattatreya Nilayam, Road no. 3, Water Tank, Near Kanakaduraga Temple, Gopinagar, Lingampalli, Ranga Reddy Dist. I have been travelling from Nagireddy Pally Village to Thukkuguda Village, by bike, On 18-03-2025 I have lost my **original Regd. Sale Deed Doct.No. 16260/2006, Dt: 28-09-2006,** SRO. Maheshwaram, R.R. Dist. if anybody found please contact: 9640353938, 9959624515

## కాలనీ సమస్యలు పరిష్కరించాలని సిపిఎం నాయకులు కమిషనర్ సరస్వతికి వినతి



మౌలిక సమస్యలు పరిష్కరించాలని కమిషనర్ కీ వినతి.

బాలాపూర్ మేజర్ న్యూస్(మార్చి 22): కాలనీలో ఉన్న మౌలిక సమస్యలు పరిష్కరించాలిని సీ పీ ఎం నాయకులు బి ఎం సి కమిషనర్ సరస్వతికి వినతి పత్రాన్ని అందజేశారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బాలాపూర్ మండల సి పిఎం వి. శేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో బడంగ్పేట్ కార్పొరేషన్ నాదర్గుల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ పక్కన ఉన్నటువంటి ఎనిమిదవ డివిజన్లో వైష్ణవి ఎన్క్లేవ్ కాలనీలో రోడ్లు, డ్రైనేజీలు, స్ట్రీట్ లైటు అధ్వానంగా మారిపోయాయనీ ఇక్కడున్న మౌలిక సమస్యలు వెంటనే పరిష్కరించాలని బడంగ్పేట్ కమిషనర్ పి. సరస్వతి కీ పలువురు నాయకులతో కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ... 8వ డివిషన్లో నున్న ప్రాంతము అడవి ప్రాంతముగా పాములు విపరీతంగా ఆ సర్పాలే ఇండ్ల లోనికి వస్తున్నాయనీ,అక్కడవిద్యార్థులకు ఆట స్థలాలు పార్కుల సదుపాయాలు లేక కాలనీవాసులు ఆందోళనకు గురవుతున్నారు. ఇక్కడున్న మౌలిక సమస్యలు పరిష్కరించాలని సిపిఎం పార్టీ బాలాపూర్ మండలనీ వి.శేఖర్ యాదవ్ వినతి పత్రంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు అధ్యక్షులు వివి ఎస్.నారాయణ, టి ఎస్ ఎన్. మూర్తి,యు. నాగప్ప తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా...: కేఎల్ఆర్

● కెఎల్ఆర్‌ను కలసిన మహేశ్వరం జెఎసి నాయకులు

మహేశ్వరం,మేజర్‌న్యూస్(మార్చి 22): మహేశ్వరం మండలాన్ని ఫ్యూచర్ సిటీ కలపాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టకి తీసుకెళ్తానని అన్నారు. శనివారం తుక్కగూడ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అఖిల పక్షం జెఎసి అధ్యక్షులు ఒత్తుల రఘుపతి ఆధ్వర్యంలో మహేశ్వరం మండలని ఫ్యూచర్ సిటీలో కలపాలని కెఎల్ఆర్ఎకు వినతిపత్రం అందజేశారు. భవిష్యత్ తరాలకు మంచి భవిష్యత్ ఉండాలంటే ఫ్యూచర్ సిటీలో విలీనం చేయాలని జెఏసి నాయకులు తెలిపారు.మహేశ్వరం నియోజకవర్గంలో ఉన్న రెండు మండలాలను ఫ్యూచర్ సిటీలో కలిపితేనే బాగుటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా ఇంచార్జీ మంత్రి శ్రీధర్ బాబు, భట్టి విక్రమార్కల దృష్టికి తీసుకెళ్తాన ని కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. నాయకులు కడారి జంగయ్యయాదవ్,వట్టేల మల్లేష్ యాదవ్. కర్నాటి మనోహర్, యాదగిరిరెడ్డి,జగన్‌రెడ్డి,మిద్దె సుదర్శన్‌రెడ్డి, మాధవాచారీ, పోతర్ల సుదర్శన్ యాదవ్,హన్మగళ్ల చంద్రయ్య, కరుణాకర్‌రెడ్డి, ఆంధ్యనాయక్,ఈశ్వర్, రాఘువేందర్‌రెడ్డి, యాదయ్య, పాండు నాయక్,దత్తు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సౌకర్యం భద్రతపై రాజీపడకుండా కోరుకునే కస్టమర్ల కోసం టయోటా హిలక్స్‌బ్లాక్ ఎడిషన్‌ను ప్రారంభించిన హీరో నవదీప్




టయోటా హిలక్స్ బ్లాక్ ఎడిషన్‌ను ప్రారంభించిన సిని హీరో నవదీస్

మహేశ్వరం,మేజర్‌న్యూస్(మార్చి 22): హిలక్స్ బ్లాక్ ఎడిషన్ టయోటా యొక్క మన్నిక నాణ్యత సౌకర్యం భద్రతపై రాజీ పడకుండా సాహసం కోరుకునే కస్టమర్ల కోసం రూపొందించబడినదని సినీ హీరో నవదీప్ అన్నారు.శనివారం తుక్కుగూడ మున్సిపాలిటీలో టయోటా హిలక్స్ బ్లాక్ ఎడిషన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పురాణ హిలక్స్ పై బోల్డ్ స్టైలిష్ టేక్ టయోటా యొక్క విశ్వసనీయత ధృఢత్వం వారసత్వం పై నిర్మించబడినదని అన్నారు.అధునాతన సాంకేతికతను మిళితం చేస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో హర్ష టయోటా సిఈవో ప్రకృతిక్,విపి పేల్స మార్కెటింగ్ ప్రశాంత్ పాములపర్తి ,మోడీ టయోటా గ్రూప్ సిఈవో రంగాచార్యులు .వైస్ ప్రెసిడెంట్ సుధీర్, ఫార్చ్యూన్ టయోటా విపి సేల్స్ రమణకుసుమ్ పాల్గొన్నారు.

# డ్రైనేజీ మురుగు...దుర్వాసనతో పరుగు

● సమస్యను పరిష్కరించాలంటున్నా స్థానికులు





జల్ పల్లి, మేజర్ న్యూస్ (మార్చ్ 22):జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీ 17వ వార్డు బృందావన కాలనీలో డ్రైనేజీ మురుగు పారుతుంది. స్థానిక ప్రజలకు దుర్వాసనతో పరుగులు తీయవలసిన పరిస్థితి నెలకొంది. దీంతో శనివారం శ్రీరామ కాలనీ బిజెపి నాయకులు షేర్ సింగ్ యోగి ఆధ్వర్యంలో కాలనీ ప్రజలు ఆందోళన చేపట్టారు. గత నెల రోజుల నుంచి రోడ్డుపై మురుగునీరు పారడంతో అనేక అవస్థలు పడుతున్నామని ఆవేదన చెందుతున్నారు. లోతట్టు ప్రాంతంలో మురుగునీరు నిలువ కావడంతో దోమలు వృద్ధి చెంది, అనారోగ్యాలకు గురవుతున్నామని ఆవేదన చెందుతున్నారు. డ్రైనేజీ లైన్లు ఉన్న సమస్య పరిష్కరించకపోవడంతో అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసిన, శాశ్వత పరిష్కారం లభించడం లేదని చింతిస్తున్నారు. మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని స్థానికులు కోరుతున్నారు.

# విద్యాప్రదాత కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి

మాజీ వైస్ ఎంపీపీ గంగుల శమంతా ప్రభాకర్ రెడ్డి



ఐమాస్ట్ లైట్స్ ప్రారంభిస్తున్న నాయకులు

కందుకూరు,మేజర్ న్యూస్ (మార్చి 22): విద్యాభివృద్ధికి విశేష కృషి చేస్తున్న విద్యాప్రదాత కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అని మాజీ వైస్ ఎంపీపీ గంగల శమంతా ప్రభాకర్ రెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కెఎల్ఆర్ ప్రత్యేక చొరవతో మండలంలోని నేదునూరులోని తెలంగాణ మోడల్ స్కూల్, జిల్లా పరిషత్ పాఠశాలలో 8 లక్షల రూపాయలతో నాలుగు హైమాస్ట్ లైట్స్ మంజూరు చేయించారు శనివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు 4 హైమాస్ట్ స్తంభాలకు భూమి పూజ చేసి స్తంభాలు నాటి ప్రారంభించారు.పాఠశాలల ఉపాధ్యాయులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్థులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కందుకూరు మండల కో ఆర్డినేటర్ ఎండీ అఫ్జల్ బేగ్,చెన్నకేశవ ఆలయ కమిటీ చైర్మన్ కళ్యాణ్‌కర్ రూప్ చందర్, ఇందిరమ్మ కమిటీ సభ్యుడు గంగుల సంజీవ రెడ్డి,ఏఎంసీ డైరెక్టర్ అంకగల్ల పుష్ప దర్శన్, పాఠశాల చైర్మన్ శివ లీల, గ్రామ మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఎండి పర్వేజ్, పార్టీ సీనియర్ నాయకులు వరికుప్పల బాబు, ఎండీ అజారుద్దీన్, నాగని శ్రీహరి,ఎండీ ఫయాజ్ బేగ్,యండి అమ్మస్, ఎండీ షైబాజ్ బేగ్, ఉపాధ్యాయులు శేఖర్,వీరమల్ల అంజలి,లక్ష్మమ్మ తధితరులు పాలొన్నారు.

# పుట్టినరోజు వేడుక.... వృద్ధాశ్రమంలో పండ్ల పంపిణీ




వంట గ్యాస్, పండ్ల పంపిణీ చేస్తున్న దాత

చేవెళ్ల, మేజర్‌న్యూస్(మార్చి 22): వికారాబాద్ జిల్లా వికారాబాద్ మండల పరిధిలోని కొత్తగడి గ్రామ సమీపంలో ఉన్న మహిమ మినిస్ట్రీస్ వృద్ధాశ్రమంలోని వృద్ధాశ్రమవాసులకు చేవెళ్ల మండల పరిధిలోని అంతారం గ్రామ వాసి(పాత్రికేయుడు) అల్లి ప్రవీణ్ శనివారం వంట గ్యాస్, పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఆయన కుమారుడు శ్రేయాన్స్ నందన్ పుట్టినరోజు సందర్భంగా వృద్ధాశ్రమంలో కేక్‌కట్ చేసి అనంతరం వృద్ధాశ్రమవాసులకు సొంతఖర్చులతో వంట గ్యాస్, పండ్లు అందించారు. ఈసందర్భంగా మహిమ మినిస్ట్రీస్ వృద్ధాశ్రమ నిర్వాహకులు ఆర్‌డీ మహారాజ్ మాట్లాడుతూ.... ఎంతోమంది సహృదయుల సహకారంతో గత పది సంవత్సరాలుగా మహిమ మినిస్ట్రీస్ వృద్ధాశ్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. దాతలు ముందుకు వచ్చి ఈ బృహత్కార్యంలో ఓ చేయి వేయాలని కోరారు. అనంతరం అల్లి ప్రవీణ్ మాట్లాడుతూ....

వృద్ధాశ్రమంలోని వృద్ధులకు వంట గ్యాస్, పండ్లు పంపిణీ చేసి వారికి కొంత ఆహారాన్ని అందించడం నాకు సంతోషాన్ని కలిగించిందన్నారు. ప్రతి ఒక్కరు ఆడంబరాలకు పోకుండా ఇలాంటి ఆశ్రమాలలో పుట్టినరోజు, పెళ్లిరోజు వేడుకలు జరుపుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో ఆర్‌ఎంపీ వైద్యులు వినయ్‌కుమార్, పెద్దలు నర్సింగ్‌రావు, వృద్ధాశ్రమ సూపర్ వైజర్ కన్నా తదితరులు ఉన్నారు.

## ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా నీటి ప్రాధాన్యత అవగాహన కార్యక్రమం




ప్రపంచ నీటి దినోత్సవాన్ని పురస్కరించుకొని నీరు ప్రాముఖ్యతను వివరించారు.

బాలాపూర్ మేజర్ న్యూస్(మార్చి 22):లార్డ్స్ ఒలింపియాడ్ లో హెచ్ ఎం డబ్ల్యు ఎస్ అండ్ ఎస్ బి సహకారతో గాయత్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా లార్డ్స్ ఒలింపియాడ్ స్కూల్‌లో నీరు ప్రాధాన్యత ను తెలియజేస్తూ అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హెచ్ ఎం డబ్ల్యూ ఎస్ అండ్ ఎస్ బి జనరల్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి హాజరై, ఆయన మాట్లాడారు... నీటి ప్రాముఖ్యతను, నీటిని ఉపయోగించే విధానాన్ని స్పష్టంగా విద్యార్థులకు తెలియజేసారు. డిప్యూటీ జనరల్ మేనేజర్ సరిత మాట్లాడుతూ... ప్రతి ఇంటికి ఇంకుడు గుంతలు నిర్మించాలని, నీటిని వృధా చెయ్యొద్దని అన్నారు. లార్డ్స్ విద్యా సంస్థల చైర్మన్ సిద్దాల బీరప్ప, వైస్ చైర్మన్ బెర్లు శ్రీనివాస్ రెడ్డి లు మాట్లాడుతూ.... పంచాభూతలలో ముఖ్యం నీరు అనీ, నీటిని పొదుపుగా వాడాలని, వర్షం నీరును వృధా చెయ్యొద్దని విద్యార్థులకు తెలియజేసారు. ఈ అవగాహనా కార్యక్రమం లో లార్డ్స్ డైరెక్టర్ సిద్దాల శ్రీలత, గాయత్రీ ఫౌండేషన్ సీ ఈ ఓ రవి కుమార్, లార్డ్స్ ఒలింపియాడ్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ ఆఫీసర్ పోస్టుల భర్తీకి వాక్-ఇన్ ఇంటర్వ్యూలు

● జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డా. సీ. ఉమా గౌరీ



మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్(మార్చి,22):బస్తీ దవాఖానాల్లో ఖాళీగా ఉన్న మెడికల్ ఆఫీసర్ పోస్టులను కాంట్రాక్ట్ పద్ధతిలో భర్తీ చేయనున్నట్లు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిణి డాక్టర్ సీ. ఉమా గౌరీ తెలిపారు. అర్హత కలిగిన అభ్యర్థుల కోసం మార్చి 24, 2025న వాక్-ఇన్ ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్టు వెల్లడించారు.

**8 పోస్టులు మల్టీ జోన్-2 పరిధిలో**

జిల్లాలోని బస్తీ దవాఖానాల్లో నేషనల్ హెల్త్ మిషన్ ప్రోగ్రాం కింద మల్టీ జోన్-ఎఎ పరిధిలో మొత్తం 8 మెడికల్ ఆఫీసర్ పోస్టులను భర్తీ చేయనున్నారు. అభ్యర్థులు ఎంబీబీఎస్ పూర్తిచేసి తెలంగాణ మెడికల్ కౌన్సిల్‌లో నమోదు అయి ఉండాలి.

**వయోపరిమితి రిజర్వేషన్లతో సడలింపులు**

అభ్యర్థుల వయస్సు 18 నుండి 44 సంవత్సరాల మధ్య ఉండాలి. రిజర్వేషన్ వర్గాలకు వయోపరిమితిలో సడలింపులు వర్తిస్తాయి. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్ (నాన్ క్రీమీ లేయర్) అభ్యర్థులకు 5 సంవత్సరాలు, ఎక్స్-సర్వీస్ అభ్యర్థులకు 5 సంవత్సరాలు, ఓసీ మరియు బీసీ (నాన్ క్రీమీ లేయర్ కాకపోయినవారు)కు 3 సంవత్సరాలు, శారీరక వైకల్యంతో బాధపడేవారికి (సదరం సర్టిఫికెట్ ఉన్నవారు) 10 సంవత్సరాల వయో సడలింపు వర్తించనుంది.

**ఇంటర్వ్యూకి హాజరు ఎలా..?**

అభ్యర్థులు పూర్తి చేసిన దరఖాస్తు ఫారంతో పాటు ఒక పాస్‌పోర్ట్ సైజు ఫోటోను జతచేసి, మార్చి 24, 2025 ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంటల వరకు వాక్-ఇన్ ఇంటర్వ్యూకి హాజరు కావచ్చు. ఇంటర్వ్యూకు ప్రదేశం: జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి కార్యాలయం, ఇంటిగ్రేటెడ్ డిస్ట్రిక్ట్ ఆఫీసెస్ కాంప్లెక్స్, మొదటి అంతస్తు, ఎఫ్1 ? అంథాయిపల్లి ? 500078.వెబ్‌సైట్ ద్వారా మరింత సమాచారందరఖాస్తు ఫారములు మరియు ఇతర వివరాల కోసం అధికారిక వెబ్‌సైట్ https://medchal-malkajgiri.telangana.gov.in/ ను సందర్శించవచ్చు.

# 24న మేడ్చల్ కలెక్టరేట్‌లో జాబ్ మేళా

● యువత సద్వినియోగం చేసుకోవాలి ● యం.రాధిక



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 22):మేడ్చల్ జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతీ యువకుల కోసం ఈ నెల 24న, సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారిణి యం. రాధికా పేర్కొన్నారు. ఈ జాబ్ మేళా ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు జరుగుతుం తైబజార్ వేలంపాట నిర్వహిస్తున్న అధికారులుదని, ఇందులో, ప్రముఖ ప్రైవేట్ సంస్థ హెచ్1 హెచ్ఆర్ సొల్యూషన్స్ ప్రయివేట్ లిమిటెడ్ వివిధ ఖాళీలను భర్తీ చేసుకుంటుందన్నారు. ఇందులో, సేల్స్ ఎగ్జిక్యూటివ్, కామీస్ లెవల్స్ 1,2,3 టెక్నీషియన్ పోస్టులు ఉన్నాయన్నారు. సేల్స్ ఎగ్జిక్యూటివ్ పోస్టులకు పదవ తరగతి లేదా ఏదైనా డిగ్రీ అర్హతగా ఉండగా, జీతం రూ.16,000 నుండి రూ.17,000 వరకు ఉంటుందన్నారు. కామీస్ పోస్టులకు హోటల్ మేనేజ్‌మెంట్‌లో డిప్లొమా అవసరమని,వీటికి జీతం రూ.15,000 నుండి రూ.25,000 వరకు ఉంటుందన్నారు. టెక్నీషియన్ పోస్టులకు ఐ .టి. ఐ ఎలక్ట్రిషియన్ అర్హత కావాలన్నారు. జీతం రూ.16,000 నుండి రూ.19,000 వరకు లభిస్తుందని, ఈ జాబ్ మేళాలో పాల్గొనదలచిన అభ్యర్థులు తప్పనిసరిగా ఉపాధి కార్డు కలిగి ఉండాలన్నారు. www.employment.telangana.gov.in వెబ్‌సైట్ ద్వారా జాబ్ సీకర్‌గా నమోదు చేసుకొని ఉపాధి కార్డు పొందవచ్చునన్నారు. మరిన్ని వివరాల కోసం ఫోన్. 179329219, 9100014250, 7386809422, 9866465024 నెంబర్లను సంప్రదించవచ్చని ఆమె వివరించారు.

# విద్యార్థులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

● చేవెళ్ల పార్లమెంటు సభ్యుడు కొండ విశ్వేశ్వర్ రెడ్డి

● జేకేఎంఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మరుగుదొడ్లు శుభ్రపరచడం కోసం ట్రక్ ప్రారంభం




కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (మార్చి 22): విద్యార్థులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపించాలని విద్యార్థుల ఆరోగ్యమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి తెలిపారు. శనివారం స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో స్వచ్ఛ విద్యాలయ కార్యక్రమంలో భాగంగా జేకేఎంఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మరుగుదొడ్లు శుభ్రపరచడం కోసం ట్రక్‌ను ప్రారంభించి మాట్లాడారు. నేటి బాలురు రేపటి బావి భారత పౌరులన్నారు. పాఠశాలల్లో చదివే ప్రతి విద్యార్థి ఆరోగ్యంగా ఉండాలని ప్రధాని నరేంద్ర మోడీ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని తెలిపారు. విద్యార్థులు తమ తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చెప్పిన మాటలు విని చదువుకోవాలని సూచించారు. భవిష్యత్ లో ఏమవుతారని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. తాము ప్రారంభించిన ట్రక్ ప్రతి రోజు 30 పాఠశాలలో మరుగుదొడ్లు శుభ్రపరుస్తుందన్నారు. పాఠశాలకు నూతనంగా రెండు అదనపు గదులు, వాటర్ ప్లాంటు నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు ప్రహ్లాద్ రావు, అంజిలయ్య , ఈశ్వరప్ప , వెంకటయ్య గౌడ్ , జిల్లా అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి , జిల్లా నాయకులు సౌమ్య రెడ్డి, పరమేశ్వర రెడ్డి, మహిపాల్, జానకిరామ్, గోవింద్ నాయక్, మండల అధ్యక్షులు వెంకటేష్, ఎంఐఓ అబీబ్ హమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# ధారాసింగ్‌కు ఘనంగా సన్మానం ...




దారాసింగ్‌కు సన్మానం చేస్తున్న నాయకులు

పెద్దేముల్ , మేజర్‌న్యూస్(మార్చి 22): నారాయణపేట , మక్తల్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్‌గ పెద్దేముల్ మాజీ జడ్పీటీసీ సభ్యుడు ధారాసింగ్‌కు భాద్యతలు అప్పగించడంతో శనివారం పెద్దేముల్ మండల మదనంతపూర్, కొండాపూర్ గ్రామ, తండా వాసులు ధారాసింగును ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో విజయ్ నాయక్, విఠల్, ఇసాక్,రూప్‌సింగ్, జలీల్, హన్మప్ప ,రామకృష్ణ, నరసింహ, శితో పాటు తదితరులు పాల్గోన్నారు.

# నేటి నుంచి దామగుండ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

● దామగుండం పోతే – యమగుండం తప్పుతుంది



పూడూర్ మేజర్ న్యూస్ (మార్చ్ 22): వికారాబాద్ జిల్లా పూడూర్ మండల కేంద్రంలో వెలసిన ప్రసిద్ధిగాంచిన దామగుండ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు 23 ఆదివారం నుండి 27 గురువారం వరకు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు ఆలయ ధర్మకర్తలు ఒక ప్రకటనలో తెలిపారు. 23వ తేదీన అఖండ దీపారాధన, ధ్వజారోహణం 24 నాడు తెల్లవారుజామున అగ్నిగుండం, రుద్రాభిషేకం సాయంత్రం 6 గంటలకు శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి కళ్యాణం రాత్రి 10 గంటలకు రథోత్సవం 25న ఉదయం 10 గంటలకు బిల్వా పుష్పార్చన రాత్రి 9 గంటలకు దోపోత్సవం 26న ఉదయం 6 గంటలకు రుద్రాభిషేకం పుష్పార్చన 27న ఉదయం 6 గంటలకు రుద్రాభిషేకం 10:30 గంటలకు చక్రతీర్థం కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పచ్చని చెట్లు అహ్లాదకరమైన వాతావరణంలో దట్టమైన అడవిలో కొలవదేరిన స్వామివారిని దర్శించుకుంటే సకల శుభాలు కలుగుతాయని నానుడి పుష్కర స్నానమాచరిస్తే యమగుండం తప్పుతుందని భక్తుల నమ్మకం. భక్తులు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి అనుగ్రహం పొందాలని అన్నారు.

# ఎమ్మెల్యే చొరవతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తా..

● అభివృద్ధిలో అందరూ కలిసి రావాలి

● మాజీ సర్పంచ్,డిసిసి ప్రధాన కార్యదర్శి పెంటయ్య



రోడ్డు పనులను ప్రారంభిస్తున్న దృశ్యం.

పూడూర్ మేజర్ న్యూస్ (మార్చ్ 22): పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని మాజీ సర్పంచ్,డిసిసి ప్రధాన కార్యదర్శి పెంటయ్య పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని రాకంచెర్ల శ్రీ యోగానంద లక్ష్మి నరసింహ స్వామి ఆలయానికి వెళ్లే దారి సిసి రోడ్డు పనులు గ్రామస్తులతో కలిసి ప్రారంభించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి కట్టుబడి ఉందని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నీ ప్రజలకు అందేలా చూస్తానని అన్నారు. గ్రామ అభివృద్ధి తమ తమ లక్ష్యం అని, అభివృద్ధిలో అందరూ కలిసి రావాలని కోరారు. సిసి రోడ్డు తో పాటు ఆలయ ప్రాంగణం లో సీసీ వేసేందుకు మరో 10 లక్షల రూపాయలు మంజూరు చేయాలని ఎమ్మెల్యే ను కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త భీమా చారి పంతులు, గ్రామ పెద్దలు సాయన్న, గోపాల్, రాజు, పరమేష్, పరశురాం తదితరులు పాల్గొన్నారు.

## కుల్కచర్ల తై బజార్ గుత్తేదారుగా వెంకట్రాములు



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (మార్చి 22): కుల్కచర్ల గ్రామపంచాయతీ పరిధిలో కొనసాగే సంత మరియు వ్యాపార వస్తువులకు తైబందు వసూలుకు గాను తైబజార్ వేలాన్ని నిర్వహించారు. శనివారం కుల్కచర్ల గ్రామపంచాయతీ కార్యాలయంలో తహసీల్దార్ మురళీధర్ ఆధ్వర్యంలో ఎంపీఓ, పంచాయతీ కార్యదర్శి భాస్కర్ గౌడ్ భహిరంగ వేలాన్ని నిర్వహించగా పర్సపురం వెంకట్రాములు అనే వ్యక్తి 9లక్షల 10వేల 50 రూపాయలకు వేలం హక్కులను పొందడం జరిగింది. గ్రామపంచాయతీ సూచించిన నియమ నిబంధనలను అనుసరించి తైబంధు వసూలు వేయాలని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షుడు కర్రె భరత్ కుమార్, గ్రామస్తులు కడుమూరి రాంరెడ్డి, ఏదుల సంతోష్ గౌడ్, బిచయ్య, లొడ్డ నర్సింలు, మాలె రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ అభివృద్ధికి కృషి

● ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్న ఈశ్వరప్ప



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (మార్చి 22): కుల్కచర్ల మండల కేంద్రంలోని పేటలో నిర్మిస్తున్న శ్రీ అభయ ఆంజనేయ స్వామి మందిర నిర్మాణానికి కృషి చేసానని ఓబీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్న ఈశ్వరప్ప అన్నారు. శనివారం కమిటీ సభ్యులతో మాట్లాడుతూ ఆలయ నిర్మాణానికి తనవంతుగా రూ.1లక్ష విరాళం అందిస్తానని చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరిలో ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని పేర్కొన్నారు. అనంతరం ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు గాదే మహిపాల్ ముదిరాజ్, గుడల వెంకటేష్ ముదిరాజ్ శాలువాతో సన్మానించారు. టెలికాం అడ్వైజరీ కమిటీ మెంబర్ గణపురం వెంకటయ్య గౌడ్, రవిచందర్, చంద్రకాంత్, ప్రభు నాయక్ , శ్రీనివాస్ రెడ్డి, చలివేంద్రం మహేష్, పెరమళ్ళ వెంకటేష్, మహేష్ నాయక్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బాచుపల్లిలో ఉచిత వైద్య శిబిరం విజయవంతం



ఉచిత వైద్య శిబిరంలో పాల్గొన్న ప్రజలు నాయకులు

కందుకూరు, మేజర్ న్యూస్ (మార్చి 22) కందుకూరు మండలం బాచుపల్లి లో ఉచిత వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించారు లిమ్స్ ఆసుపత్రి యాజమాన్యం సహకారంతో శనివారం వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. వైద్య శిబిరంలో ఆసుపత్రి వైద్యుల బాల్ రాజ్, శంకర్ రెడ్డి, వైద్య బృం దం పాల్గొని గ్రామంలోని 350 మందికి బీపీ,షుగర్ చెక్, అల్ట్రా స్టోక్, స్కాని ంగ్, గర్భిణీ లకు చికిత్సలు నిర్వహించారు. అనంతరం వారికి ఉచితంగా మం దులు అందించారు. గ్రామంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసిన ఆసుపత్రి యాజమాన్యానికి గ్రామ ప్రజల తరపున నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

**★రక్తదాన శిబిరం ఏర్పాటుఉచిత వైద్య శిబిరంలో భాగంగా రక్తదాన కార్యక్రమం నిర్వహించారు.**

రక్తదాన కార్యక్రమం గ్రామ యువకులు పెద్ద ఎత్తున రక్తదానం చేశారు. రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి అని యువకులు నిరూపించారు. ఇట్టి కార్యక్రమాన్ని మాజీ ఎంపీటీసీ గుండాల సురేష్, మాజీ సర్పంచ్ యాలాల శ్రీనివాస్, గ్రామ పెద్దలు కృష్ణ, నరసింహ, విజయ్ ,యుగంధర్, అగిరిశెట్టి నరేష్, అగిరిశెట్టి రాజు, ప్రభాకర్, గ్రామ యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వైభవంగా వేంకటేశ్వరస్వామి రథోత్సవం



నేదునూరులో వైభవంగా రథోత్సవం

కందుకూరు, మేజర్ న్యూస్ (మార్చి 22): కందుకూరు మండలం నేదునూరు గ్రామంలో అలివేలుమంగా సమేత పద్మావతి వెంటేశ్వర స్వామి రథోత్సవం అంగరంగవైభవంగా జరిగింది. వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం వేద పండితుల మంత్రోత్సరణల మధ్య స్వామి వారిని రథంపై ప్రతిష్టించి, భక్తులు తాడుతో రథం లాగగా గ్రామంలో స్వామి వారిని ఊరేగించారు. అనంతరం అలివేలుమంగా సమేత పద్మావతి వెంకటేశ్వర స్వామి వారిని గుడికి తీసుకెళ్లారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కాసుల రామకృష్ణారెడ్డి, భక్తులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

## కందుకూరులో గాలివాన బీభత్సం

- చెల్లాచెదురైన కారు మెకానిక్ షెడ్ పైకప్పు



మెకానిక్ షెడ్డు పైకప్పు కూలిన దృశ్యం

కందుకూరు, మేజర్ న్యూస్ (మార్చి 22): గత పక్షం రోజులుగా ఎండలు మండిపోతు న్నాయి. అత్యధిక ప్రాంతాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు డిగ్రీలు నమోదయ్యాయి.రెండు రోజుల నుండి వాతావరణంలో మార్పులు నమోదు చేసుకొని శనివారం ఒక్కసారిగా మేఘావృతమై ఉరుములు, గాలివానతో బీభత్సం సృష్టించి మండలంలో పలు గ్రామాలలో వడగల్లు పడ్డాయి. కందుకూరు మండల కేంద్రంలో సామ మహేందర్ రెడ్డి మెకానిక్ షెడ్ గాలివానకు పైకప్పు ఎగిరి పడింది. కొన్నిచోట్ల చెట్లు విరిగిపడ్డాయి.

# జిల్లాలో తిరిగిలేని శక్తిగా అవతరించనున్న బిజెపి

- రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందేల శ్రీరాములు యాదవ్
- జిల్లా నూతన అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్‌కు శుభాకాంక్షలు తెలిపిన అందెల



రాజ భూపాల్ గౌడ్ కు శుభాకాంక్షలు తెలుపుతున్న అందెల, బొక్క నరసింహారెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్న శ్రీరాములు.

బాలాపూర్,మేజర్ న్యూస్ (మార్చి 22) రంగారెడ్డి జిల్లాలో భారతీయ జనతా పార్టీ ఒక తిరుగులేని శక్తిగా అవతరించనుందని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందరూ శ్రీరాములు యాదవ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా రూరల్ బిజెపి అధ్యక్షులుగా నూతనంగా నియమితులైన శ్రీ పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ ను శనివారం శంషాబాద్ లోని ఆయన నివాసంలో అందెల మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా శ్రీరాములు గారు మాట్లాడుతూ.... నూతన జిల్లా అధ్యక్షులు రాజ్ భూపాల్ గౌడ్ సారథ్యంలో రంగారెడ్డి జిల్లాలో భారతీయ జనతా పార్టీ ఒక తిరుగులేని శక్తిగా అవతరించబోతుందని, అలాగే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక ప్రజా ప్రతినిధులను భారతీయ జనతా పార్టీ సాధించుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్ రెడ్డి, మహేశ్వరం అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, కో కన్వీనర్ సంతోష్, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు తర్రే మల్లేష్ యాదవ్, తుక్కుగూడ మున్సిపాలిటీ మాజీ చైర్మన్, మున్సిపాలిటీ అధ్యక్షులు బరిగెల హేమలత రాజు గౌడ్, బడంగ్ పేట్



కార్పొరేషన్ అధ్యక్షులు రాళ్ళగూడెం రామకృష్ణారెడ్డి, రామిడి వీరకర్ణ రెడ్డి, బిజెపి జిల్లా సీనియర్ నాయకులు చెరుకుపల్లి వెంకట్ రెడ్డి, ఢిల్లీ వెంకటేష్ ముదిరాజ్, తుక్కుగూడ మున్సిపాలిటీ బీజేవైఎం అధ్యక్షులు బరిగెల రాకేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**★పార్టీ కోసం అహర్నిశలు కృషి చేసిన నాయకుడు బొక్క నరసింహారెడ్డి**

నమ్ముకున్న సిద్ధాంతం కోసం బిజెపి పార్టీ కోసం అహర్నిశలు కృషి చేసిన నాయకుడు బొక్క నరసింహారెడ్డి అని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యాదవ్ కొనియాడారు.భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి రూరల్ జిల్లా అధ్యక్షులుగా 9 సంవత్సరాలు బాధ్యతలు నిర్వహించినటువంటి బొక్క నరసింహా రెడ్డిని శనివారం ఆయన నివాసంలో మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ శ్రీరాములు యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ.... గత 40 సంవత్సరాలుగా భారతీయ జనతా పార్టీలో సాధారణ కార్యకర్త నుండి జిల్లా అధ్యక్షుడిగా పార్టీకి ఎనలేని సేవలు అందించినటువంటి గొప్ప వ్యక్తి బొక్క నరసింహారెడ్డి కొనియాడారు. అహర్నిశలు పార్టీ అభ్యున్నతి కోసం పనిచేస్తూ జిల్లాలో రాష్ట్ర పార్టీ అప్పగించిన ప్రతి కార్యక్రమాలను విజయవంతం చేసి రాష్ట్రంలోనే రంగారెడ్డి జిల్లా బిజెపి శాఖకు మంచి పేరు తీసుకొచ్చినటువంటి బొక్క నరసింహారెడ్డి గారి సేవలు మరువలేనివని రానున్న రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులను అందుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సప్తమ వార్షిక బ్రహ్మోత్సవాలలో మహా స్వాముల వారి పరిపూర్ణ ఆశీర్వచ్చానాములు

బాలాపూర్ మేజర్ న్యూస్(మార్చి 22): జిల్లెల గూడలో శ్రీ శారద లక్ష్మీనరసింహస్వామి సప్తమ వార్షిక బ్రహ్మోత్సవాలలో మహా స్వాముల వారి పరిపూర్ణ ఆశీర్వాచ్చానాములు అందరికీ కలిగించారు. మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ జిల్లెల గూడ ఓల్డ్ గాయత్రి నగర్ 20వ డివిజన్లో శ్రీ మజ్జగద్దురు ఆదిశంకరాచార్య శ్రీ శ్రీ స్వయం ప్రకాశ సచ్చిదానంద సరస్వతి మహా స్వామి వారి ఆధ్వర్యం లో శ్రీ శారదా లక్ష్మీనరసింహస్వామి దేవాలయ సప్తమ వార్షిక బ్రహ్మోత్సవాలు మూడో రోజులో భాగంగా ప్రభోదోత్సవం, శ్రీసూక్త పురుషసుక్త హోమం, పూర్ణహుతి ప్రసాద వితరణ పరమ పూజ్య శ్రీ శ్రీ మజ్జగద్దురు ఆదిశంకరాచార్య శ్రీ స్వయం ప్రకాశ సచ్చిదానంద సరస్వతి మహాసాముల వారి పరిపూర్ణ ఆశీర్వచ్చానాములు భక్తులందరికీ కలిగించినారని ఆలయ కమిటీ సభ్యులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో సబితా ఇంద్రారెడ్డి సోదరుడు నరసింహారెడ్డి, చల్లా జయచేంద్ర రెడ్డి, ఆలయ కమిటీ అధ్యక్షులు వెంకటేశ్వర్ రావు, ప్రధాన కార్యదర్శి బి. రాజేశ్వర్రెడ్డి ప్రధాన అర్చకులు దీక్షితులు బాల్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, కిషోర్ రెడ్డి, వెంకటేష్, బి. భాస్కర్ రెడ్డి, బి. మధుకర్ రెడ్డి, శ్రావణ్ రెడ్డి, వెంకటరెడ్డి, బాలస్వామి, మల్లారెడ్డి, వి.సత్యనారాయణ దామోదర్ రెడ్డి,



శ్రీ శారదా లక్ష్మీనరసింహ సప్తమ వార్షిక బ్రహ్మోత్సవాలు ముగిశాయి.

ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు కాలనీ అధ్యక్షులు ఆంజనేయులు, సెక్రెటరీ ప్రేమ్చంద్రారెడ్డి, 20వ డివిజన్ బి ఆర్ఎస్ అధ్యక్షులు వంటేరు నరసింహారెడ్డిలతోపాటు అన్నదాన విశేష కార్యక్రమాన్ని దిగ్విజయంగా ఈ సప్తమ వార్షిక బ్రహ్మోత్సవాలు విజయవంతంగా నిర్వహించారు.

# మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- సిఐటియు మండల కన్వీనర్ బుట్టి బాలరాజ్

కందుకూరు, మేజర్ న్యూస్ (మార్చి 22): మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు మండల కన్వీనర్ బుట్టి బాలరాజ్ డిమాండ్ చేశారు. బాల్రాజ్ ఆధ్వర్యంలో శనివారం మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎంఈఓ నర్సింలు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా బుట్టి బాల్ రాజ్ మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి 16 నెలలుగా వస్తున్న మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కారం చేయడంలో విఫలమైందని ప్రభుత్వ స్కూళ్లలో విద్య సజావుగా సాగడం కోసం పేద విద్యార్థుల కడుపు నింపడం కోసం ఎంతో గొప్పగా చెప్పుకుంటున్న ప్రభుత్వం వారి సమస్యలను మాత్రం గాలికి వదిలేసారని విమర్శించారు. సమస్యల పరిష్కారం కోసం అనేక రకాలుగా నిరసనలు పోరాటాలు చేస్తున్నా.. ప్రభుత్వం మాత్రం దున్నపోతు మీద వాన పడ్డ చందంగా, నవ్విపోదురుగాక నాకేమి అన్న తీరా వివరిస్తుందని అన్నారు. మధ్యాహ్నం భోజనం కార్మికులు బంగారం తాకట్టు పెట్టి పేద విద్యార్థుల పొట్ట నింపుతుంటే మెస్సి చార్జీలు విడుదల చేయకుండ కాలయాపన చేస్తున్నారని పేర్కొన్నారు మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



ఎంఈఓ కు వినతి పత్రం అందజేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు

● మేడ్చల్ నియోజకవర్గ ఇన్చార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్



శామీర్ పేట, మేజర్ న్యూస్ (మార్చ్ 22): అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు టిపిసిసి ఉపాధ్యక్షులు వజ్రేష్ యాదవ్. శనివావారం శామీర్ పేట మండలం పొన్నాల్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ నియోజకవర్గం ఇన్చార్జి వజ్రేష్ యాదవ్,శామీర్ పేట మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గడ్డం రమేష్, పార్టీ శ్రేణులతో కలిసి అర్హులైన పేదలకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... ఎన్నికల హామీలను నెరవేర్చాలన్నదే ప్రజాపాలన ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి పొన్నాల్ గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని మొదటి గా స్థలముండి ఇల్లు కట్టుకోలేని నిరు పేదలకు రూ.5 లక్షల ను మంజూరు చేసిన ఇండ్లకు శంకుస్థాపన చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్టిఏ మెంబర్ జైపాల్ రెడ్డి,శామీర్ పేట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ గౌడ్, మాజీ సర్పంచులు బత్తుల కిషోర్ యాదవ్, కంఠం కృష్ణారెడ్డి, దోసకాయల వెంకటేష్, నాయకులు తుంకి రమేష్, గుర్రం బస్వ రెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# సర్వమత సామరస్యానికి తెలంగాణ ప్రతీక

● దోమ మాజీ జడ్పీటీసీ కొప్పుల నాగిరెడ్డి ● బీఆర్ఎస్ నాయకులు షఫీ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు



దోమ, మేజర్న్యూస్ (మార్చి 22): దోమ మండల పరిధిలోని బొంపల్లి గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు షఫీ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు దోమ మాజీ జడ్పీటీసీ కొప్పుల నాగిరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ జడ్పీటీసీ మాట్లాడుతూ తెలంగాణలో మాత విద్వేషాలకు తావులేకుండా హిందూ, ముస్లింలు కలిసిమెలిసి ఉంటున్నారని, తెలంగాణ రాష్ట్రం సర్వమత సామరస్యానికి ప్రతీకగా నిలిచిందన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత ప్రభుత్వం అన్ని మతాల పండుగలను నిర్వహించే గొప్ప సంస్కృతిని తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకొచ్చారని కొనియాడారు. కులమతాలకు అతీతంగా గ్రామాల్లో రంజాన్ వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఇఫ్తార్ విందు ఏర్పాటుచేసిన బీఆర్ఎస్ నాయకులు షఫీ నీ మాజీ జడ్పీటీసీ నాగిరెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ పిఏసిఎస్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి,మాజీ వైస్ ఎంపీపి మల్లేశం,మాజీ మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు కె. రాజిరెడ్డి,పార్టీ మండల అధ్యక్షులు గోపాల్ గౌడ్,హనుమంతు నాయక్, మాజీ ఎంపిటిసిలు రాములు, నావజ్ రెడ్డి,బొంపల్లి గ్రామ ముస్లిం పెద్దలు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసి మహిళా కార్పొరేటర్పై అనుచిత వ్యాఖ్యలు సరైనది కాదు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ ఎస్టీ సెల్ నాయకులు

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (మార్చి 22): ఆదివాసి మహిళ కార్పొరేటర్ పై ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు సరైంది కాదని ఒక మహిళ అని చూడకుండా అహంకార పూరితమైన మాటలు మాట్లాడటం సమాజానికి సిగ్గుచేటనీ కాంగ్రెస్ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు శివరామ్ నాయక్, మాజీ ఎంపీపీ సత్య హరిచంద్ర, జిల్లా నాయకుడు రవీందర్ నాయక్, మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని విలేకరులతో వారు మాట్లాడుతూ... మహిళ కార్పొరేటర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన సుధీర్ రెడ్డి వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఎస్టీ సెల్ నాయకులు విఠల్ నాయక్, నరసింహ నాయక్, విఠల్, రామచంద్ర నాయక్, విష్ణు, రవి, వినోద్, గోపాల్, శ్రీను, పాండు, గోవర్ధన్, రఘు, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన కాంగ్రెస్ మండల నాయకులు



దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (మార్చి 22): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారం తో కొడంగల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జీ తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణాలకు రూ.25లక్షలు తో భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో దౌల్తాబాద్ మండలాన్ని కలిసికట్టుగా మండలాన్ని అభివృద్ధి చేసుకోవాలని మండల నాయకులు కార్యకర్తలకు సూచించారు. ముఖ్యమంత్రి సహకారంతో రానున్న మూడు సంవత్సరాలలో గజ్వేల్ మించిన అభివృద్ధి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ జిల్లా మెంబెర్ జంగం వీరన్న మాజీ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వెంకట్ రెడ్డి మాజీ ఎంపిటిసి మంజులదస్తప్ప మాజీ పిఏసిఎస్ డైరెక్టర్ ఆశప్ప తదితరులు పాల్గొన్నారు.

## నూతన సిసి రోడ్డు పనులు ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శివకుమార్ రెడ్డి



దోమ, మేజర్న్యూస్ (మార్చి 22): దోమ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ మెయిన్ గేట్ నుండి హాస్టల్ వరకు 10 లక్షల రూపాయలతో నూతన సిసి రోడ్డు పనులను ప్రారంభించారు. కస్తూరిబా గాంధీ ఉపాధ్యాయ బృందం మాట్లాడుతూ వర్షాకాలంలో విద్యార్థులకు ఆటలాడుకోవడానికి బురద మయంగా ఉండేదని రోడ్డుమీద రాకపోకలకు ఇబ్బంది కరంగా ఉండేది అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ జాకటి వెంకటయ్య, ఇంద్రమ్మ కమిటీ మెంబర్స్ వెంకట్ రాములు, మల్లేష్ యాదవ్,దోమ మండల యూత్ ఉపాధ్యక్షులు షాహిద్,నవీన్ కుమార్ రెడ్డి, బాల్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# భ్రమలో మాజీ సర్పంచ్లు

● మల్లారెడ్డికి ఇచ్చిన వినతి పత్రంలో సర్పంచ్ అని రాసిన వైనం



ఎమ్మెల్యే మల్లారెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న మాజీ సర్పంచ్ గుర్కకుమార్


Date 22-03-2025
TAHSIL OFFICE
22 MAR 2025
To
The MRO
Shamirpet Mandal
Please Examine and take Necessary action at the Earliest
CH. MALLA REDDY
Member of Legislative Assembly
043 - Medchal Constituency
9848880007
9848051102

ఎమ్మెల్యే మల్లారెడ్డికి ఇచ్చిన వినతి పత్రం

శామీర్ పేట, మేజర్ న్యూస్, (మార్చ్ 22): సర్పంచుల పదవీకాలం ముగిసిన ఇంకా అధికారంలో ఉన్నామనే భ్రమలో మాజీ సర్పంచులు ఉన్నారు. సర్పంచుల పదవీకా లం ముగిసి ఏడాది గడుస్తున్న అక్కడక్కడ సర్పంచ్, ఉప సర్పంచ్ అని రాసుకుంటూ వినతి పత్రాలు ఇవ్వడంపై సర్వత్ర విమర్శ లు వెలువెత్తుతున్నాయి. శామీర్ పేట మండలం అలియాబాద్ గ్రామంలో సర్వే నంబర్ 582 నుంచి 569 వరకు ఉన్న నక్ష రోడ్డు కబ్జాకు గురైందని స్థానిక ఎమ్మెల్యే మల్లారెడ్డికి శనివారం వినతి పత్రం సమర్పి ంచారు. ఇట్టి నెంబర్లో చేపట్టిన నిర్మాణాలను తొలగించాలని ఎమ్మెల్యేను కోరారు. ఇందులో మాజీ సర్పంచ్ గుర్క కుమార్, మాజీ ఉపసర్పంచ్ ప్రభాకర్ రెడ్డిలు తమ సంతకాలను సర్పంచ్, ఉప సర్పంచ్ అని రాసుకోవడం చర్చనీయాంశంగా మారింది. సోషల్ మీడి యాలో చెక్కర్లు కొట్టడంతో అధికారంలో లేకపోయినా ఇలా సర్పంచ్, ఉపస ర్పంచ్ అని రాసుకోవడం ఏమిటని చర్చించుకుంటున్నా రు. అధికార దుర్వి ని యోగం చేయడంపై అధికారులు దృష్టి సారించాలని పలువురు కోరుతున్నా రు. ఎమ్మెల్యే మల్లారెడ్డి ఆ వినతిపత్రంపై సంతకం చేయడం కోస మెరుపు.

## ఓంకారేశ్వర స్వామి ఆలయంలో వైభవంగా మండల మహా పూజలు



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (మార్చి 22): కుల్కచర్ల మండల కేంద్రంలోని ఓంకారేశ్వర స్వామి ఆలయంలో మండల పూజా కార్యక్రమం భక్తులు ఘనంగా జరుపుకున్నారు. గ్రామస్తుల చిరకాల కోరికైన ఓంకారేశ్వర స్వామి ఆలయ ప్రతిష్టాపన కార్యక్రమం జరిగి శనివారంతో మండల కాలం పూర్తయిన సందర్భంగా ఆలయంలో పంచామృతాలతో అభిషేకాలు, ధ్వజారోహణ, నవగ్రహ పూజ, పుణ్యాహ వచనము, అష్ట దిక్పాలకుల పూజ, పంచలోక పాలకుల పూజ, హోమము, బలిహారణం, పూర్ణాహుతి తదితర కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అన్నదానం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

## బడ్జెట్లో వ్యవసాయ రంగానికి మొండి చేయి

రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జీ.సురేశ్కుమార్

కొడంగల్, మార్చి 22 (మేజర్ న్యూస్): వ్యవసాయ రంగాన్ని ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జీ.సురేశ్కుమార్ శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. వ్యవసాయ రంగానికి తగిన నిధులు కేటాయించకపోవడం విచారకరం అన్నారు. ఎన్నికల్లో పాలకులు రాజకీయ లబ్ధి కోసం రైతులకు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక విస్మరించడం పరిపాటిగా మారిందన్నారు. గత బడ్జెట్తో పోల్చితే ప్రస్తుత బడ్జెట్లో వ్యవసాయ రంగానికి తక్కువ నిధులు కేటాయించారని ఆరోపించారు. బడ్జెట్లో చేసిన కేటాయింపులను పున సమీక్షించి వ్యవసాయ రంగానికి న్యాయం చేయాలన్నారు.

# చేవెళ్ల సర్వే నెం.75లోని గుడిసెలను తొలగించాలి

●ఆర్డీవో, తహసీల్దార్‌లకు దరఖాస్తు ఇచ్చిన అంబేద్కర్ నగర్ కాలనీవాసులు



ఆర్డీవోకు వినతి పత్రం కాలనీవాసులు

చేవెళ్ల, మేజర్‌న్యూస్(మార్చి 22)ః చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని షాబాద్ చౌరస్తా నుండి అంబేద్కర్ నగర్ కాలనీకి వెళ్లేదారిలో ఉన్న సర్వే నెం.75లో వేసిన గుడిసెలను తొలగించాలని చేవెళ్ల అంబేద్కర్ నగర్ కాలనీవాసులు చేవెళ్ల ఆర్డీవో, తహసీల్దార్‌లకు వినతి పత్రం అందజేవారు. ఈసందర్భంగా ఎమ్మార్పీఎస్ చేవెళ్ల మండల అధ్యక్షులు కొజ్జెంకి యాదయ్య (పాస్టర్) మాట్లాడుతూ.... చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని షాబాద్ చౌరస్తా నుంచి అంబేద్కర్ నగర్ కాలనీలోకి వెళ్లేదారిలో ఉన్న సర్వే నెం.75లో వేసిన గుడిసెలను తొలగించాలని, భూమి ఎస్సీ మాదిగలకు బతుకుదెరువు కోసం ప్రభుత్వం ఇచ్చిందన్నారు. ఈ ప్రభుత్వ భూమికి సంబంధించి పట్టాపాస్ పుస్తకాలు ఉన్నాయని,కొందరు రాజకీయ నాయకులు దురుద్దేశంతోనే వారికి సంబంధించిన వ్యక్తులతో గుడిసెలు వేయించారని ఆరోపించారు. రాత్రి సమయంలో సీసీ రోడ్డుపై మద్యం తాగుతూ నడుచుకుంటూ వెళ్తున్న వారికి, వాహనాలు నడుపుకుంటూ వెళ్తున్న వారికి ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. విద్యుత్ తీగలు దారికి అడ్డంగా వేయడంతో వాహనచోదకులకు ప్రమాదం పొంచి ఉందన్నారు. రాత్రి సమయంలో కాలనీలో కొత్త వ్యక్తులు సంచరిస్తున్నారని, మహిళలు, చిన్నపిల్లలకు భయభ్రాంతులకు గురవుతున్నారన్నా రు. ఈ భూమిపై సర్వహక్కులు ఎస్సీ మాదిగలకు చెందిన భూమి కావడంతో గుడిసెలను ఖాళీ చేయించి, ఇళ్ల పట్టాలు నిజమైన పేదలకు చేవెళ్ల ఎస్సీ మాదిగలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలన్నారు. ఈకార్యక్రమంలో బొప్పె శ్రీనివాస్, కందాడ మాణిక్యం, పొట్ట నర్సింలు, పోతుగంటి వెంకటయ్య, కొజ్జెంకి సత్యనారాయణ, చిన్నెంకి శ్రీనివాస్, కొజ్జెంకి మహేందర్, జి.నర్సింలు, కొజ్జెంకి సుదర్శన్, సిద్ధి బాలు, అర్రవల్లి ఆశోక్, మల్లెళ్ల శివకుమార్, చేగూరి ప్రవీణ్, ఎడ్డిమూతి వెంకటేష్, పొట్ట దయాకర్, హైతాబాద్ వినోద్, జి.వెంకటేష్, పొట్ట రాజు, సిద్ధి మహేందర్, సిద్ధి సూరి, జి.నరేష్, కుమ్మరి మల్లేష్, కె.యాదయ్య తదితరులు ఉన్నారు.

# పెద్దేముల్‌లో విద్యుత్ పరిష్కారం ఎప్పుడో?

● దూలి వచ్చిన ... చినుకు పడిన ... కరెంటు కట్

● ఇబ్బందులు పడుతున్న పెద్దేముల్ గ్రామస్థులు



పెద్దేముల్ , మేజర్‌న్యూస్(మార్చి 22): పేరుకే మండల కేంద్రం. పెద్దేముల్ సబ్ సెంటర్‌లో విద్యుత్ ఎప్పుడు వస్తుందో... ఎప్పుడు పోతుందో తెలియదు. శుక్రవారం సాయంత్రం వీచిన గాలులకు, కురిసిన చిన్న పాటి వర్షంకు రాత్రి మొత్తం కరెంటు లేదు . దీంతో గ్రామ ప్రజలు నానా ఇబ్బందులు పడ్డారు. కనీసం అనుబంద గ్రామం అయిన పెద్దేముల్ తాండాల్లో రాత్రి మొత్తం కరెంటు ఉంటే మండల కేంద్రంలో సాయంత్రం వీచిన గాలులకు, చిన్న పాటి వర్షంకు కరెంటు కట్ అయితే పట్టించుకునే నాథుడు లేరు. విద్యుత్ ఏఈతో పాటు సిబ్బంది ఎక్కడ ఉంటారో తెలియడం లేదు. గత మూడు నెలల నుండి మండల కేంద్రంలో విద్యుత్ సమస్య ఉన్నా విద్యుత్ అధికారులు పట్టించుకోకపోవడం సిగ్గు చేటని అంటున్నారు.మండల కేంద్రంలో ఉండాల్సిన విద్యుత్ సిబ్బంది పట్టణాలకు పరిమితం కావడంతో సమస్యలు వచ్చిన ఎవరికి చెప్పాలో అర్థం కావడం లేదని అంటున్నారు. అసలుకే వేసవి కాలం ... పది పరీక్షల సమయం ... కరెంటు పోతే ఏలా అని గ్రామ ప్రజలు అంటున్నారు. వచ్చెది వర్షా కాలంలోపు మండల కేంద్రంలో ఉన్న విద్యుత్ సమస్య పై ఉన్నతాధికారులు స్పందించి విద్యుత్ సమస్య లేకుండా చుడాలని పెద్దేముల్ గ్రామ ప్రజలు అంటున్నారు.

# దౌర్జన్యం చేస్తున్నారు... కాపాడండి

● 11 ఏళ్ల తర్వాత వివాదం సృష్టిస్తున్నారు

● కిరాయి గుండాలతో వెంచర్ హద్దురాళ్లు తొలగించారు

● మాజీ వైస్ ఎంపిపి నరేందర్ రెడ్డి ఆవేదన



లక్ష్మిగార్డెన్ సిటీలో ప్లాట్ల హద్దురాళ్లను చదును చేసిన దృశ్యం



రైతులతో కలసి మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మాజీ వైస్ ఎంపిపి

షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (మార్చి 22): గ్రామంలో ఉన్న ప్రశాంత వాతావరణాన్ని చెదరగొట్టేందుకు కొందరు కావాలనే కిరాయి గుండాల సహాయంతో దౌర్జన్యం చేస్తున్నారని ఫరూఖ్‌నగర్ మండల మాజీ వైఎస్ ఎంపిపి నరేందర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం మండల పరిధిలోని కంసాన్ పల్లి గ్రామంలోని లక్ష్మిగార్డెన్ సిటీ వెంచర్‌లో తనకు భూములను అమ్మిన రైతులతొ కలసి ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ పదమూడు ఏళ్ల క్రితం రైతుల నుండి న్యాయబద్ధంగా కొన్న భూమిలో ప్రభుత్వ నింబందనల ప్రకారం గ్రామ పంచాయితీ లేఔట్‌తో వెంచర్ చేసి 90 శాతం వరకు ప్లాట్లను అమ్మకాలు చేయడం జరిగిందన్నారు. కంసాన్ పల్లి గ్రామంలో రైతుల నుండి సర్వే నెంబరు 62,63,800,81,82,84,85,89,104 సర్వే నెంబర్లలో 2012 లోనే రైతుల నుండి భూమిని కొనుగోలు చేశానని ఆయన తెలిపారు. అ తరువాత సదరు భూమిని నిబందనల ప్రకారం నాలా కన్వర్షన్ పూర్తి చేసిన తరువాత జిపి లేఔట్‌తో వెంచర్ చేసి అమ్మకాలు జరిపినట్లు తెలిపారు. సుమారు 800 ఫ్లా ట్లకు పైగా అమ్మకాలు జరిగిపోయాయన్నారు. అయితే వారం రోజుల క్రితం అయ్యవారి పల్లి గ్రామానికి చెందిన రాచూరి శ్రీనివాస్ రెడ్డి, రాచూరి విజేందర్ రెడ్డి, మాధవ రెడ్డితో పాటుగా హైదరాబాద్‌కు చెందిన రాజేందర్‌లు సుమారు 50 మంది వాహనాలలో వెంచర్ వద్దకు వచ్చి విధ్వంసం చేశారన్నారు. మారణాయుదాల సమాయంతో హిజ్రాలను సైతం వెంటబెట్టుకొచ్చి లక్ష్మి గార్డెన్ సిటీ వెంచర్‌లోని 9 ఎకరాల్లో ఏర్పాటుచేసిన ఫ్లాట్లకు సంబందించిన హద్దురాళ్లను తీసి వేసి, రోడ్లను ద్వంసం చేసినట్లు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో వంశపారపర్యంగా సాగు చేసుకుంటూ పట్టాదారులుగా ఉన్న రైతుల ద్వారా తాను కొనుగోలు చేసిన భూమి వ్యవహారంలో కావాలనే వివాదం లేవనెత్తుతున్నారన్నారు. అనంతరం భూములు అమ్ముకున్న రైతులు రాములు, లక్ష్మయ్య, నర్సింహ్మా, కిష్టయ్య, వీర య్య, ఎద్దుల అంజయ్య, మహేందర్ లు నాలుగు నెలల నుండి గ్రామంలోని వ్యవసాయ భూముల వద్దకు కొందరు వచ్చి ఈ భూములు తమవని అంటున్నారన్నారు. వారం రోజులకు ముందు వచ్చిన వ్యక్తులే కొంత కాలం ముందు ఇతర రైతులను ఇదే విదంగా ఇబ్బంది పెడితే వారంతా మూకుమ్మడిగా వ్యతిరే ఖించడంతో తోక ముడిచి వెల్లి పోయినట్లు తెలిపారు. ఈ విషయంలో సదరు వ్యక్తులతో పాటుగా కొందరు సామాజిక మాద్యమాలలో తనపై అసత్య ప్రచారం కొనసాగించారని వారిపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం జరిగింద ని నరేంద ర్ రెడ్డి తెలిపారు.

# పేద ముస్లీం ప్రజలకు రంజాన్ కిట్ల పంపిణీ

● ప్రముఖ వ్యాపారవేత్త సయ్యద్ ఇక్బాల్



కిట్లను అందజేస్తున్న వ్యాపారవేత్త ఇక్బాల్

వికారాబాద్, మేజర్‌న్యూస్ (మార్చి 22)ః రంజాన్ పండుగ సందర్భంగా ఏ ముస్లిం కుటుంబం ఆకలితో ఉండకూడదనే ఉద్దేశ్యంతో రంజాన్ కిట్ల పంపిణీ చేయడం జరుగుతుందని శివారెడ్డిపేట ప్రముఖ వ్యాపారవేత్త సయ్యద్ ఇక్బాల్ అన్నారు. రంజాన్ పండుగ సందర్భంగా వికారాబాద్ మున్సిపల్ పరిధి శివారెడ్డి పేటలోని ఆయన నివాసంలో పేద ప్రజలకు రంజాన్ కిట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మనం సంపాదించిన దాంట్లో పేద వారికి కొంత సహాయం చేయాలని తెలిపారు.జిల్లా వ్యాప్తంగా పేద వారికి రంజాన్ కిట్లు 1000 పంపిణీ చేశామని చెప్పారు.రంజాన్ కిట్లలో 10 రకాల ఆహార సామగ్రి ఉంటుందని,దాదాపు ఒక్కో కిట్ కు రూ.1600 ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరు వారికి తోచిన విధంగా పేదవారికి సహాయం చేయడం వల్ల ఎవ్వరు కూడా పండుగ వేళ ఆకలితో ఉండరని అన్నారు. ఈ కిట్లు తీసుకునేందుకు వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని వార్డుల ముస్లింలు వచ్చారన్నారు.

# ఇది ప్రభుత్వ పాఠశాలనా! కార్పొరేట్ స్కూలా...

● కార్పొరేట్ స్కూల్‌కు దీటుగా సైన్స్ ఎక్సిబిషన్ ● ఇంగ్లీష్ ప్రావీణ్యములో మాకు ఎవరు సాటిలేరు అంటున్న ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ● గ్రామస్తులు సహకరిస్తే మరింత ముందుకు వెళ్లుతామన్న ప్రధానోపాధ్యురాలు స్వప్న రెడ్డి

శామీర్ పేట, మేజర్ న్యూస్ (మార్చ్ 22)ః మూడు చింతలపల్లి మండలం లక్ష్మాపూర్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యురాలు శ్రీమతి స్వప్న రెడ్డి ఆధ్వర్యములో శనివారం రోజున విద్యార్థులచే సైన్స్ ఎక్సిబిషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు అందరు నాయకులు హాజరై విద్యార్థుల ప్రతిభను కొనియాడారు. ఒక ప్రభుత్వ పాఠశాలలో ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ఇటువంటి కార్యక్రమాన్ని నిర్వహించి, విజయవంతం చేయడం వెనుక ఎచ్ఎం స్వప్న, ఎస్‌జిటి సాయి ఐశ్వర్య , టీచర్స్ కటికల అనిత, వినోద గారి టీం వర్క్ వున్నదని ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా గవర్నమెంట్ స్కూల్ విద్యార్థుల ఎన్రోల్ మెంట్ పెంచుకోవచ్చు అని, ఎటువంటి సహాయ సహకారాలు అయినా అందించడానికి సిద్ధముగా వున్నాము అని, విద్యార్థుల ఇంగ్లీష్ ప్రావిణ్యం కార్పొరేట్ పాఠశాలకు దీటుగా వున్నదని నాయకులు అన్నారు. ఈ కార్యక్రమములో యువ నాయకుడు క్యాతం మధు క్రిష్ణ, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బండి జగన్నాథం, తాజా మాజీ సర్పంచ్ సింగం ఆంజనేయులు, మాజీ తాజా ఎంపీటీసీ పాంపల్లి నాగరాజు, ఆలయాల చైర్మన్లు చిత్తయ్య గౌడ్ , మర్యాల వీరేశం గుప్త , గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యకుడు కటికల గోపి ముదిరాజ్ . మాజీ సభ్యులు సత్యనారాయణ, వెంకటేష్,బండి రవి,జి.హీరాలాల్, నాయకులు సాయి శ్రీనివాస్ చారీ, షావుకారి పాల్గొన్నారు. ఉత్తమ ప్రదర్శన ఇచ్చిన వారికీ క్యాతం మధు క్రిష్ణ, బండి జగన్నాథం బహుమతులు అందచేశారు.




సైన్స్ ఎగ్జిబిషన్లో పాల్గొన్న గ్రామస్తులు

# ప్రశాంతంగా పదో తరగతి పరీక్షలు



కొడంగల్, మార్చి 22 (మేజర్‌న్యూస్): పదో తరగతి వార్షిక పరీక్షలు రెండో రోజు శనివారం కొడంగల్‌లో ప్రశాంతంగా జరిగాయి. స్థానిక జిల్లా పరిషత్ బాలుర, బాలికల పాఠశాలలు, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాల్లో 893 మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా ఆరుగురు గైర్హాజరైనట్లు నిర్వాహకులు తెలిపారు. పరీక్షా కేంద్రాలను కొడంగల్ తహసీల్దార్ బీ.విజయ్‌కుమార్, సీఐ శ్రీధర్‌రెడ్డి, ఎస్ఐ జీవీ.సత్యనారాయణ, ఎంఈవో రాంరెడ్డి పరిశీలించారు. కేంద్రాల్లో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు ఉండాలని తహసీల్దార్ సూచించారు.

# ఏడుగురు గైరాజర్... : ఎంఈఓ నర్సింగ్‌రావు



పెద్దేముల్‌లో పది పరీక్ష కేంద్రం వద్ద తనికీలు చేస్తున్న పోలీసులు

పెద్దేముల్, మేజర్‌న్యూస్(మార్చి 22): పదో తరగతి పరీక్షలు రెండవ రోజు ఏడుగురు విద్యార్థులు గైరాజర్ అయినట్లు పెద్దేముల్ మండల విద్యాధికారి నర్సింగ్‌రావు శనివారం తెలియచేశారు. ఉదయం 9,05 నిమిశాల తరువాత తరువాత ఎవరిని అనుమతి ఇవ్వలేదన్నారు.రెండవ రోజు జరిగిన హింది పరీక్షకు 532 మంది విద్యార్థులు హజరు కావలసి ఉండగా, ఏడుగురు గైరాజర్ కాగ, 525 మంది విద్యార్థులు పరీక్షలకు హజరైనట్లు చెప్పారు.పెద్దేముల్ బాలుర ఉన్నత పాఠశాలల్లో నలుగురు, బాలికల ఉన్నత పాఠశాలల్లో ఒక్కరు , మంబాపూర్ ఉన్నత పాఠశాలల్లో ఇద్దరు గైరాజర్ అయ్యారని తెలియచేశారు. పరీక్ష సెంటర్ వద్ద ఏలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా పరీసరాల్లో 144 సెక్షన్ అమలు చేయడం జరిగిందని , చుట్టు పక్కల ఉన్న జీరాన్స్ సెంటర్‌లను మూయిచడం జరిగిందని పెద్దేముల్ ఎస్ఐ శ్రీధర్‌రెడ్డి తెలియచేశారు. పరీక్షకు వచ్చిన విద్యార్థులకు ఎవరు భయపడకుండా ధైర్యంగా పరీక్షలు రాయాలని ధైర్యం కల్పించాడు. పెద్దేముల్ ఇన్‌చార్జీ డీయల్‌పీఓ రతన్‌సింగ్‌లు పరీశలించారు. ఎంత మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారు... ఎంత మంది గైరాజర్ అయ్యారని ఆయా పాఠశాలల ప్రదానోపాధ్యాయులకు అడిగి తెలసుకున్నారు. మొత్తం 532 మందికి ఏడుగురు గైరాజర్ అయినట్లు ఎంఈఓ నర్సింగ్‌రావు తెలియచేశారు. విద్యార్థులకు తాగునీటితో పాటు అన్ని వసతులు కల్పించడం జరిగిందన్నారు. పదో తరగతి పరీక్షలు సీసీ కెమెరాల ఆదీనంలో కొనసాగినట్లు అధికారులు తెలియచేశారు. విద్యార్థులకు తాగునీటితో పాటు వైద్య సేవలు కూడ అందుబాటుల్లో ఉంచడం జరిగిందన్నారు.

# జుంటుపల్లి శ్రీసీతారామచంద్ర స్వామి దేవాలయంలో టెంకాయల వేలం

**● రూ.5.15 లక్షలకు కైవాసం చేసుకున్న ఎల్పటి మల్కాప్ప ● జుంటుపల్లి రామస్వామి ఆలయ హుండీ రూ.47157 లెక్కింపు**



టెంకాయల వేలం పాట నిర్వహిస్తున్న దృశ్యం

యాలాల మేజర్ న్యూస్ (మార్చ్ 22)ః మండలం పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం జుంటుపల్లి శ్రీసీతారామచంద్ర స్వామి దేవాలయంలో శ్రీరామనవమి జాతర మహోత్సవాన్ని పురస్కరించుకొని టెంకాయలు, ప్రసాదం పులిహోర లడ్డు అమ్మడానికి ఆలయ ఛైర్మన్ శ్యాంసుందర్ రావు, దేవాదాయ శాఖ మేనేజర్ రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో వేలంపాట నిర్వహించగా రూ 5,15లక్షలు ఆదాయం వచ్చింది. వేలం పాటలో టెంకాయలకు వేలం అక్కంపల్లి గ్రామనికి చెందిన ఎల్పటి మల్కప్ప 2,50,000 అనే వ్యక్తి అత్యధికంగా పాటపాడి టెంకాయల వేలం దక్కించుకున్నారు, ప్రసాదం,పులిహోర లడ్డు 2,65000 రూ వేలం అక్కంపల్లి గ్రామనికి చెందిన చల్ల శ్రీనివాస్ దక్కించుకున్నాడు,ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ రెండు నెలలకు ఆలయ హుండీ రూ 47157 వచ్చింది అన్నారు,గత సంవత్సరం టెంకాయల వేలంపాట ద్వారా రూ,54 వేలు అధిక ఆదాయం లభించిందని తెలిపారు.అనంతరం దేవాలయంలో భక్తుడు నూతన హుండీ విరాళంగా శ్రీరామ సైకిల్ స్టోర్ తాండూర్ పట్టణనికి చెందిన భీమ్ శెట్టి సుధాకర్ పద్మశ్రీ భక్తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రవీందర్ రావు,హన్మంత్ రావు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



నూతన హుండీ విరాళం అందజేస్తున్న భీమ్ శెట్టి సుధాకర్ , కుటుంబ సభ్యులు

# ట్రైనీ కలెక్టర్‌గా విజయవంతంగా శిక్షణ పూర్తి చేసుకున్న ఉమాహారతి

**● వీడ్కోలు పలికిన కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా అధికారులు**



ట్రైనీ కలెక్టర్ ఉమా హారతికి వీడ్కోలు పలుకుతున్న కలెక్టర్ ప్రతీక్ జైన్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (మార్చి 22)ః ప్రభుత్వ ఉద్యోగంలో ఉన్నత స్థానంలో ఉండి ప్రజలకు ఉపయోగపడే విధంగా సేవలు అందించడం అదృష్టంగా భావించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ కార్యాలయ కాన్ఫరెన్సు హాలు నందు వికారాబాద్ జిల్లా లో ఒక సంవత్సరం ట్రైనీ కలెక్టర్ గా విజయవంతంగా శిక్షణ పూర్తి చేసుకొని వెళ్ళుతున్న ఉమాహరతి వీడుకోలు సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణా క్యాడర్ లో మంచి పోస్టింగ్ ఇచ్చి, ప్రభుత్వ ఉద్యోగిగా సర్వీసు చేయడం అదృష్టమని, ప్రజలకు ఉపయోగపడే విదంగా పనులు చేసే నిర్ణయాలు ఉండాలని, ప్రభుత్వ ఉద్యోగిగా విదులలో చేరినప్పటి నుండి పదవి విరమణ పొందే వరకు కూడా అదే చిరునవ్వు తో పని చేయాలనీ, అసోషియేషన్, మీడియా, ఉద్యోగులను కలుపుకొని ఫ్రెండ్లీ పరిపాలన అందించే విదంగా ముందుకెల్లలని, సర్వీసు తో పాటు ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ కుటుంబ సబ్యులను చూడాల్సి ఉంటుందని అన్నారు. రెవెన్యు, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిగా మంచి సేవలు అందించారని, ఇంకా ఉన్నత పదవులు చేపట్టి ప్రజలకు మంచి సేవలు అందించాలని,వికారాబాదు జిల్లా ను గుర్తుపెట్టుకోవాలని ఈ సందర్భంగా అయన అన్నారు. ట్రిని కలెక్టర్ ఉమహరతి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ గారి అధ్వర్యంలో ఏ సమస్య రాకుండా శిక్షణ పూర్తి చేసుకున్నానని ,జిల్లా కలెక్టర్ గారు ముందు నుండి నమ్మకం తో పనులు చేయించరన్నారు. ఎం ఆర్ ఓ దౌల్తాబాద్ మూడు నెలలు,ఎంపిడిఓ పరిగి ఒక నెల, శిశు సంక్షేమ శాఖ అధికారిగా రెండు నెలలు పూర్తి బాధ్యతలు నిర్వహించి, రెవెన్యు సర్వీసు నిర్వహించడం మంచి అనుభవం వచ్చిందని, ఈ సందర్భంగా అందరికి అభినందనలు తెలిపారు. అదనపు కలెక్టర్‌లు లింగ్యా నాయక్, సుదీర్ ఆర్ డి ఓ వాసు చంద్ర, డిఆర్‌డిఓ శ్రీనివాస్, డిఇఓ రేణుక దేవి,ఎస్సి వెల్ఫేర్ అధికారి మల్లేశం, హనుమంత్ రావు, జయసుధ ఈ సందర్భంగా ఆమె తో ఉన్న సానిహిత్యాన్ని గుర్తు చేశారు. జిల్లా అధికారులు అభినందలను తెలిపి సన్మానం చేశారు.

# కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (మార్చి 22)ః మండలం పలు గ్రామాల్లో సిసి రోడ్లుకు కాంగ్రెస్ నాయకులు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ పటేల్ విజయ్ కుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో కొడంగల్ నియోజకవర్గ ఇన్చార్జ్ తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో దౌల్తాబాద్ మండలంలోని అన్ని గ్రామాలను సిసి రోడ్లు నిర్మించి మురుగు కాలువలు లేకుండా దౌల్తాబాద్ మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపే నడుపుతున్నందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు కొడంగల్ నియోజకవర్గం ఇంచార్జ్ తిరుపతి రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పటేల్ విజయ్ కుమార్ మాజీ సర్పంచ్ శరణయ్య. ఏ మల్లేశం. డీలర్ వెంకటప్ప వడ్ల వెంకటయ్య ఏబీఎన్ రిపోర్టర్ హన్మంతు. పంచాయతీ సెక్రెటరీ వెంకటేష్. సూర్య రిపోటర్ శ్యామ్ సుందర్ యు.దేవేందర్. సి సుదర్శన్.సుంకరి మల్లేష్. యు.నర్సింలు కోస్గి లక్ష్మప్ప తదితరులు పాల్గొన్నారు.



# సేవా పథకాలు పొందడం అధికారుల సేవాభావానికి ప్రతీకా

**● జిల్లా ఎస్పీ కె.నారాయణ**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (మార్చి 22)ః సేవా పతకాలు పొందడం పోలీస్ అధికారుల కృషి, నిబద్ధత, సేవాభావానికి ప్రతీకా అని జిల్లా ఎస్పీ కె.నారాయణ అన్నారు. శనివారం 2024 సంవత్సరంలో సేవా పతకాలు పొందిన పోలీస్ అధికారులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అధికారులు ప్రజలకు అందిస్తున్న సేవలు సామాజిక శాంతి, భద్రతకు ఎంతో సహాయపడతాయని, వారి సేవలు పోలీస్ విభాగానికి గర్వకారణమని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. పతకాలు పొందిన అధికారులను ప్రోత్సహిస్తూ, వారి అనుభవాలను సహచర అధికారులతో పంచుకోవాలని, తద్వారా పోలీస్ వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని ఆయన సూచించారు. అనంతరం జిల్లా ఎస్పీ సేవ పతకాలు వచ్చిన డబ్లుఎచ్‌సి నారాయణమ్మ (ఉత్కృష్ట సేవ పతాకం), ఏఆర్‌ఎచ్‌సి పి.హన్మి రెడ్డి (సేవ పతాకం), ఏఆర్‌హెచ్‌సి ఎం.శ్రీశైలం (సేవ పతాకం), ఎస్ఐ అబ్దుల్ హాఫీజ్(ఉత్తమ సేవ పతాకం), ఏఎస్ఐ ఎం.రాజశేఖర్ (సేవ పతాకం),ఎచ్‌సి బి.మాణయ్య (అతి ఉత్కృష్ట సేవ పతాకం), పిసి హెచ్.శివ కుమార్ (ఉత్కృష్ట సేవ పతాకం) అధికారులకు మెమెంటోలు అందజేస్తూ వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్‌పి వీరేశ్, అడ్మిన్ ఆర్ఐ డేవిడ్ విజయ్, ఆర్ఐ ఎంటి అంజాత్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్‌ఎస్ నాయకుల అరెస్టు



అరెస్టయిన బీఆర్‌ఎస్ నాయకులు

బొంరాస్‌పేట్, మార్చి 22 (మేజర్‌న్యూస్): బీఆర్‌ఎస్‌వీ ఆధ్వర్యంలో శనివారం తలపెట్టిన అసెంబ్లీ ముట్టడికి వెళ్లకుండా పోలీసులు ముందస్తుగా బీఆర్‌ఎస్ నాయకులను అరెస్టు చేసి బొంరాస్‌పేట్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ నాయకులు లక్ష్మణ్‌నాయక్, నెహ్రూనాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పోలీసులతో అక్రమ అరెస్టులు చేయించడం సరైంది కాదన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు విద్యాభరోసా కార్డు, ఉపకార వేతనాలు, ఫీజు రియంబర్స్‌మెంట్‌ను అధికారంలోకి వచ్చి 15 నెలలు గడుస్తున్నా నేటి వరకు అందించకపోవడం శోచనీయం అన్నారు.

# ప్రశాంతంగా పదో తరగతి పరీక్షలు



కొడంగల్, మార్చి 22 (మేజర్‌న్యూస్):
పదో తరగతి వార్షిక పరీక్షలు రెండో రోజు శనివారం కొడంగల్‌లో ప్రశాంతంగా జరిగాయి. స్థానిక జిల్లా పరిషత్ బాలుర, బాలికల పాఠశాలలు, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాల్లో 893 మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా ఆరుగురు గైర్హాజరైనట్లు నిర్వాహకులు తెలిపారు. పరీక్షా కేంద్రాలను కొడంగల్ తహసీల్దార్ బీ.విజయ్‌కుమార్, సీఐ శ్రీధర్‌రెడ్డి, ఎస్ఐ జీవీ.సత్యనారాయణ, ఎంఈవో రాంరెడ్డి పరిశీలించారు. కేంద్రాల్లో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు ఉండాలని తహసీల్దార్ సూచించారు.

## ఈ మందిరాలు చాలా విశిష్ట కలిగినది



బాలాపూర్ మేజర్ న్యూస్(మార్చి 22): మహేశ్వరంనియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్‌కార్పొరేషన్ లెనిన్ నగర్ లో వెలిసినటువంటి శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్, జగదంబ అమ్మవారి ఆలయాన్ని నంగా అఘోరి నాగ సాధువులు సందర్శించారు. వచ్చిన వారిని ఇంద్రవత్ రవి నాయక్ తో పాటు పలువురు కూడ దర్శించి వారికి భోజన సదుపాయాలు కల్పించడం జరిగిందన్నారు. అఘోరి నాగసాధు బాబా ఇక్కడ లోనున్న మందిరాలు చాలా విశిష్ట కలిగినదినీ పలికారు. ఇక్కడ అమ్మవారు నిజ స్వరూపంగా వెలిసిన్న సంత్ సేవాలాల్ మహారాజ్ కూడ ఎంతో సత్యం గల దేవుడు దర్శించుకున్న వారికి కోరుకున్న కోరికలు నెరవేరుతుందని నాగ సాధువులు అన్నారు. ఇక్కడ అమ్మవారి మహిమ విశిష్ట శ్రేష్టంగా ఉందన్నారు.

## 12వ డివిజన్లో ప్రసాద్ ఐ ల్యాబ్ ప్రముఖ డాక్టర్స్‌తో ఉచిత కంటి పరీక్షలు




బాలాపూర్ మేజర్ న్యూస్(మార్చి 22): మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 12వ డివిజన్ చింతలకుంట అంగన్వాడి కేంద్రం దగ్గర ప్రసాద్ ఐ ల్యాబ్ ప్రముఖ డాక్టర్స్‌తో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. మాజీ కార్పొరేటర్ ఇంద్రావత్ రవి నాయక్ ఆధ్వర్యంలో కంటి ఉచిత పరీక్షలకు వచ్చిన వృద్దులు, చిన్న పిల్లలకు కంటి సమస్యలు ఉన్న వాళ్ళు వచ్చి కంటి పరీక్షలు చేయించుకున్నారు. కంటి పరీక్షలు చేసిన తర్వాత ఎవరికైతే కంటి సమస్య ఉంటే ఆపరేషన్ ఉచితంగా ఉంటుందని తెలిపారు. అతిథిగా విచ్చేసిన మాజీ కార్పొరేటర్ ఇంద్రావత్ రవి నాయక్ మాట్లాడుతూ... ఇట్టి అవకాశాన్ని డివిజన్ వాసులు ఇతర కాలనీవాసులు కూడ సద్వినియోగం చేసుకున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ సుకన్య కుమారి, కాలనీవాసులు నాయకులు రాజ్ కుమార్, గోపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## అలుపెరగని పోరాట యోధుడు భగత్ సింగ్



భగత్ సింగ్‌కు నివాళులర్పిస్తున్న నాయకులు.

ఆమనగల్లు మేజర్ న్యూస్ (మార్చ్ 22)స్వాతంత్ర్యం కోసం అలుపెరగని పోరాటం చేసిన పోరాట యోధుడు భగత్ సింగ్ అని నాయకులు కొనియాడారు. శనివారం ఆమనగల్లు లోని మాస్టర్ డిగ్రీ కళాశాలలోఆయన వర్ధంతి వేడుకలను డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి నివాళులర్పించారు. అనంతరం డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు శివ శంకర్ మాట్లాడుతూ ఆర్థిక, సామాజిక, రాజకీయ అసమానతలు లేని దేశం కావాలని ఆయన చేసిన పోరాటం మరువలేనిదని పేర్కొన్నారు. నేటి యువత జాతీయ ఉద్యమ స్ఫూర్తితో సమస్యలపై ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు వినోద్, జయరాం, సునీత, కళాశాల ప్రిన్సిపాల్ చందు నాయక్, లెక్చరర్లు బిక్షపతి, విశ్వం, యాదయ్య టి ఎస్ ఎస్ ఓ రాష్ట్ర నాయకులు కర్రే సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## సబ్సిడీ వ్యవసాయ యాంత్రీకరణకు దరఖాస్తు చేసుకోండి : ఏవో శ్రీనివాస్ గౌడ్



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (మార్చ్ 22) ఆమనగల్లు మండల రైతులకు వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద 50 శాతం సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లు మంజూరు అయ్యాయని ఆమనగల్లు ఏవో శ్రీనివాస్ గౌడ్ చెప్పారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఎకరం, అర ఎకరం భూమి ఉన్న ఎస్సీ, ఎస్టీ మహిళ రైతులు పథకానికి అర్హులని ఆయన పేర్కొన్నారు. ఆమనగల్లు మండలానికి పథకం కింద ప్రభుత్వం మూడు లక్షల మూడు వేల రూపాయలు కేటాయించినట్లు ఆయన తెలిపారు. అందులో భాగంగా ఐదు బ్యాటరీ ఆపరేటర్ పంపులు, ఐదు పవర్ స్ప్రేయర్స్, రెండు రోటివేటర్స్, 3 కల్టివేటర్స్, ఒకటి స్ట్రాబెలర్ మంజూరైనట్లు ఆయన పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న రైతులు మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో సంప్రదించి ఈనెల 25వ తేదీలోగా ఆన్ లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఏవో శ్రీనివాస్ గౌడ్ కోరారు.

## మృతుడి కుటుంబానికి 5 వేల ఆర్థిక సాయం



మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందిస్తున్న నాయకులు.

ఆమనగల్లు, మేజర్ న్యూస్ (మార్చ్ 22 )ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని సంకటోని పల్లి గ్రామానికి చెందిన బంగారిగల్ల నరసింహ మృతి చెందాడు. విషయం తెలుసుకున్న నాయకులు శనివారం మృతుని కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. అనంతరం మృతుని కుటుంబానికి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ గుప్తా మూడు వేలు, మాజీ 8 వ వార్డు కౌన్సిలర్ కమటం రాధమ్మ వెంకటయ్య రెండు వేలు రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో మృతుడి భార్య లక్ష్మమ్మ, కుమారులు మల్లేష్, మధు, మాజీ వార్డు మెంబర్ ధావ యాదగిరి, నాయకులు గద్ద నిరంజన్, రామలింగయ్య, బాలరాజ్, మహేష్, నరేష్, నరసింహ, యాదయ్య, వెంకటయ్య, నరసింహ, యాదయ్య, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

## పది పరీక్ష కేంద్రాన్ని తనఖి చేసిన డిఈఓ



ఇన్విజిలేటర్లకు సూచనలు ఇస్తున్న డీఈవో సుశీంధర్ రావు.

ఆమనగల్లు, మేజర్ న్యూస్ (మార్చ్ 22)
ఆమనగల్లు పట్టణంలోని పదవ తరగతి పరీక్షా కేంద్రాలను శనివారం జిల్లా విద్యాశాఖ అధికారి సుశీంధర్ రావు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పట్టణంలోని రెండు కేంద్రాలను సందర్శించి పరిశీలించారు. అనంతరం పరీక్షలకు చేసిన ఏర్పాట్లను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. బాలుర ఉన్నత పాఠశాలలో 260 మంది, బాలికల ఉన్నత పాఠశాలలో 2 77 మంది విద్యార్థులకు గాను 100% విద్యార్థులు పరీక్షకు హాజరు కావడం పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షల్లో మాస్ కాపీయింగ్ కు పాల్పడకుండా చర్యలు తీసుకోవాలని ఇన్విజిలేటర్లను ఆయన ఆదేశించారు. కార్యక్రమంలో ఎంఈఓ పాండు, డిపార్ట్మెంటల్ అధికారులు శ్రీధర్, ప్రభాకర్ రెడ్డి, భాలు నాయక్ పాల్గొన్నారు.

## మార్కెట్ సమస్యలను పరిష్కరిస్తా... చైర్ పర్మన్ గోవిందమ్మ..



శంకర్‌పల్లి, మేజర్ న్యూస్ (మార్చి 22)ః శంకర్‌పల్లి మార్కెట్ కమిటి సమస్యలను పరిష్కరిస్తామనని మర్కెట్ కమిటి చైర్‌పర్సన్ గోవిందమ్మ గోపాల్‌రెడ్డి తెలిపారు. శంకర్‌పల్లి మర్కెట్ కమిటి కార్యాలయంలో శనివారం పాలకవర్గం సమావేశం నిర్వహించగా ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతుల సంక్షేమానికి పాటుపడుతానని అన్నారు. రైతులకు ప్రభుత్వానికి వారదిగా ఉంటూ మార్కెట్ అభివృద్ధికి తోడ్పడతానని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కాశెట్టి చంద్రమోహన్, సోసైటి చైర్మన్ శశిధర్‌రెడ్డి, కార్యదర్శి ఐశ్వర్యలక్ష్మీ, డైరెక్టర్లు సుశీల, రవిందర్‌రెడ్డి, యాదిరెడ్డి, సుధాకర్‌రెడ్డి, ప్రశాంత్, సర్తాజ్, మల్లేషం, కిషన్‌నాయక్, రవిందర్ రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## బాటసారుల దాహం తీర్చడంలో ఔదార్యం చూపిన శరణ్యా సంస్థ




చలివేంద్రను ప్రారంభిస్తున్న దృశ్యం

గండిపేట్, మేజర్‌న్యూస్ (మార్చి 22): మండే ఎండలలో బాటసారుల దాహం తీర్చడంలో శరణ్య సంస్థ ఔదార్యం చూపుతుందని బండ్లగూడ జాగీర్ మున్సిపకార్పోరేషన్ ఓయాసిస్ అపార్టుమెంట్ అసోసియేషన్ అధ్యక్షులు శంకర్ అన్నారు. శనివారం అపార్టుమెంట్ మెయిన్ రోడ్డులో హుజెల్ సంస్థ ఎండీల తలుపుల ఆనంద్ మోహన్ సౌజన్యంతో శరణ్య సంస్థ ఆధ్వర్యంలో చలివేంద్రంను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శంకర్, సంస్థ ఫౌండర్ మేన దివ్యలు మాట్లాడుతూ.. రోడ్డుపై నిత్యం రాకపోకలు సాగించే వారికి ఈ చలివేంద్రం ఎంతగానో ఉపయోగపడనుందని తెలిపారు. ప్రజలు ఈ చలివేంద్రంను సద్వినియోగించుకోవాలని సూచించారు. ఈ ఫౌండేషన్ ఇలాంటి సేవా కార్యక్రమాలను మరిన్ని చేపట్టడం జరుగుతుందని తెలిపారు. అనంతరం మేనేజింగ్ డైరెక్టర్ పూసాల సత్యనారాయణ మాట్లాడుతూ.. సిటీలో అనేక రకాల సామాజిక కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ ప్రారంభోత్సవానికి పూసాల పద్మ, గాయత్రి శ్యామల, తేజస్వి, హైమ తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం చేయండి.... ప్రాణ దాతలుగా మిగలండి

- ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకులు పాపిశెట్టి రాము



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (మార్చ్ 22 )ఆరోగ్యవంతమైన యువతి, యువకులు తమ రక్తాన్ని దానం చేసి ప్రాణ దాతలుగా మిగలాలని రాష్ట్ర ఆర్యవైశ్య సంఘం నాయకులు, సంఘ సేవకులు పాపిశెట్టి రాము కోరారు. శనివారం ఆమనగల్లు పట్టణంలో రెడ్ క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన జూలూరి రాఘవేందర్ జ్ఞాపకార్థం మృతుని మిత్రులు ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరం విజయవంతంగా ముగిసినది. శిబిరంలో 70 మంది యువకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ రక్తాన్ని దానం చేశారు. శిబిరంలో మృతుని తల్లిదండ్రులు జూలూరి రాధ, నరసింహ, కుటుంబ సభ్యులు రోజా, అనంత్, హారిక, విక్రాంత్ ఆర్యవైశ్య సంఘం నాయకులు కండే పాండురంగ య్య, రమేష్, శ్యామ్ సుందర్, ఉదయ్, కండె సాయి, అప్పి , మృతుని స్నేహితు లు వస్పుల శ్రీకాంత్, రాజేష్, వివేక్,సాయి ప్రసాద్, సాయిరాం, శివా,గిరీష్, నరేందర్,నితిన్, నితిన్ యాదవ్,ప్రణీత్, రాజు,చింటూ, శ్రీకాంత్, సాయి చరణ్ పాల్గొన్నారు.